# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 227 (కాంప్లిమెంటరీ కాపీ) 6-5-2024 పేజీలు : 14

Digital Edition


ఇందులో కేంద్రం ఇచ్చేది రూ.లక్ష.. రాష్ట్రమిచ్చేది రూ.30వేలు
ఇంటి పనుల్లో మహిళల శ్రమకు గుర్తింపుగానే లక్ష చొప్పున..
ఈ పథకంతో దేశంలో పేద మహిళలను లక్షాధికారుల్ని చేస్తాం
రాజ్యాంగం రద్దుకు ఎన్డీయే కుట్ర.. రక్షించే లక్ష్యమే 'ఇండియా'ది
అందుకే ఇవి ఎన్నికలు కావు.. 2 సమూహాల మధ్య జరిగే యుద్ధం
మోదీ పనిచేసింది 22 మంది ?ధనికుల కోసమే..
వారికి రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారు
మేం రైతులకు రుణమాఫీ చేస్తాం.. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పిస్తాం
నిరుద్యోగుల కోసం 'పెహలీ నౌకరీ పక్కా' పేరుతో ప్రత్యేక పథకం
దీనికింద ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఏడాది అప్రెంటిస్‌షిప్
దేశవ్యాప్తంగా జనగణన.. ప్రతి సంస్థనూ సర్వేచేస్తాం
ఫలితంగా ఎవరి వద్ద ఎంత సంపద ఉందో తేలిపోతుంది
తర్వాత క్రాంతికారీ రాజకీయాలతో ముఖచిత్రమే మారుతుంది
రిజర్వేషన్లపై పరిమితినీ ఎత్తేస్తాం.. 50శాతానికి మించి ఇస్తాం
తెలంగాణలోని పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తాం
మోదీ సర్కారు చిమ్మిన విద్వేషాల వీధుల్లో మేం ప్రేమను పంచాం
నిర్మల్, అలంపూర్ కాంగ్రెస్ జనజాతర సభల్లో రాహుల్ గాంధీ



## ఏడాదికి 1.3 లక్షలు

# తెలంగాణలోని పేదింటి మహిళ ఖాతాలో టకాటక్ వేస్తాం

హైదరాబాద్, మహబూబ్‌నగర్, నిర్మల్, మే 5:

కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ప్రతి పేద కుటుంబం నుంచి ఓ మహిళను గుర్తించి ఏడాదికి రూ.లక్ష చొప్పున ఖాతాల్లో వేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం దేశంలోని 22 బడా కుటుంబాల ప్రయోజనాల కోసమే పనిచేసిందని, పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదని.. 'ఇండియా' కూటమి మాత్రం దేశవ్యాప్తంగా కోట్లలో ఉన్న నిరుపేదలను లక్షాధికారులుగా మార్చేందుకు ప్రత్యేక పథకాన్ని రూపొందించింద ని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ ఐదేళ్లూ ఉండదు

ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలిచేది బీఆర్ఎస్సే
తెలంగాణ ఉద్యమం ఇంకా అయిపోలేదు
రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మిగిలే ఉంది
కాంగ్రెస్ సర్కారుకు తోక.. తొండం తెలవదు
తులం బంగారం తుస్.. రాహుల్‌వి అబద్ధాలే
నీళ్ల తరలింపు కుట్రపై సప్పుడు చేయని రేవంత్
నేను సీఎంగా ఉన్నప్పుడు ఒప్పుకోలేదు
నూకలు తినమన్న మోదీకెందుకు ఓటెయ్యాలి?
ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని చిత్తుచేయాలి
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలు

హుజూరాబాద్/వీణవంక/జగిత్యాల, మే 5:

"కాంగ్రెస్ పాలనపై నాలుగైదు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ సర్కారు పనైపోయింది. ఐదేళ్లు కొనసాగే పరిస్థితి లేదు. అతి తొందరలోనే కాంగ్రెస్ సర్కారు ట్రాక్ తప్పింది. ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకుల చేతగానితనమే ఇందుకు కారణం. ఎప్పుడు ఎన్నికలొచ్చినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే" అని బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం ఇంకా అయిపోలేదని, పునర్నిర్మాణ ప్రక్రియ మిగిలే ఉందని స్పష్టం చేశారు. వివరాలు 2లో



## ఎస్సీ, ఎస్టీ, బీసీలకు

# అదనపు రిజర్వేషన్లు!

-ముస్లిం రిజర్వేషన్లు తొలగించి వారికి ఇస్తాం
-రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఫేక్ వీడియోలు
వాటిని షేర్ చేసిన సీఎం రేవంత్
పోలీసులు ఆయన వెంట పడరా?
తెలంగాణలో బీజేపీకి 10 సీట్లు ఖాయం
రాహుల్ గాంధీకి ఏటీఎంలా తెలంగాణ
మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే
కాగజ్‌నగర్, నిజామాబాద్,
సికింద్రాబాద్ సభల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

ఆసిఫాబాద్/నిజామాబాద్/హైదరాబాద్ సిటీ, మే 5

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఏటీఎంలా ఉపయోగపడుతోందని కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ఆరోపించారు. ఇక్కడ ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట రూ.కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తున్నారన్నారు. వివరాలు 2లో

# కఠినంగా 'నీట్'!



ఫిజిక్స్‌లో తికమక పెట్టే ప్రశ్నలు
తెలంగాణలో 80 వేల మంది హాజరు
దేశంలో లక్షకుపైగా ఎంబీబీఎస్ సీట్లు
ఒక్కో సీటుకు 21 మంది పోటీ
నెలాఖర్లో 'కీ'.. జూన్ 14న ఫలితాలు

హైదరాబాద్, మే 5: వివరాలు 2లో

# ఏడాదికి 1.3 లక్షలు తెలంగాణలోని పేదింటి మహిళ ఖాతాలో టకాటక్ వేస్తాం

ఇందులో కేంద్రం ఇచ్చేది రూ.లక్ష.. రాష్ట్రమిచ్చేది రూ.30వేలు
ఇంటి పనుల్లో మహిళల శ్రమకు గుర్తింపుగానే లక్ష చొప్పున..
ఈ పథకంతో దేశంలో పేద మహిళలను లక్షాధికారుల్ని చేస్తాం
రాజ్యాంగం రద్దుకు ఎన్డీయే కుట్ర.. రక్షించే లక్ష్యమే 'ఇండియా'ది
అందుకే ఇవి ఎన్నికలు కావు.. 2 సమూహాల మధ్య జరిగే యుద్ధం
మోదీ పనిచేసింది 22 మంది ?ధనికుల కోసమే..
వారికి రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారు
మేం రైతులకు రుణమాఫీ చేస్తాం.. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పిస్తాం
నిరుద్యోగుల కోసం 'పెహలీ నౌకరీ పక్కా' పేరుతో ప్రత్యేక పథకం
దీనికింద ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఏడాది అప్రెంటిస్‌షిప్
దేశవ్యాప్తంగా జనగణన.. ప్రతి సంస్థనూ సర్వేచేస్తాం
ఫలితంగా ఎవరి వద్ద ఎంత సంపద ఉందో తేలిపోతుంది
తర్వాత క్రాంతికారీ రాజకీయాలతో ముఖచిత్రమే మారుతుంది
రిజర్వేషన్లపై పరిమితినీ ఎత్తేస్తాం.. 50శాతానికి మించి ఇస్తాం
తెలంగాణలోని పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తాం
మోదీ సర్కారు చిమ్మిన విద్వేషాల వీధుల్లో మేం ప్రేమను పంచాం
నిర్మల్, అలంపూర్ కాంగ్రెస్ జనజాతర సభల్లో రాహుల్ గాంధీ

**హైదరాబాద్, మహబూబ్‌నగర్, నిర్మల్, మే 5:**

కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ప్రతి పేద కుటుంబం నుంచి ఓ మహిళను గుర్తించి ఏడాదికి రూ.లక్ష చొప్పున ఖాతాల్లో వేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం దేశంలోని 22 బడా కుటుంబాల ప్రయోజనాల కోసమే పనిచేసిందని, పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదని.. 'ఇండియా' కూటమి మాత్రం దేశవ్యాప్తంగా కోట్లలో ఉన్న నిరుపేదలను లక్షాధికారులుగా మార్చేందుకు ప్రత్యేక పథకాన్ని రూపొందించింద ని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో పురుషులతో పాటు మహిళలూ పనులకు వెళతారని, అయితే మహిళలు ఇంటి పనుల కోసం 8 గంటల అదనంగా పని చేస్తారని, ఇందుకు వారికి ఎలాంటి చెల్లింపులూ ఉండవన్నారు. వారి ఈ శ్రమను గుర్తించి నెలకు రూ.8,500 చొప్పున ఖాతాల్లో టకాటక్ పడేలా ప్రత్యేక పథకాన్ని రూపొందించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతి నిరుపేద మహిళకు నెలకు రూ.2,500 చొప్పున చెల్లింపు హామీని త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. ఆ మేరకు తెలంగాణలోని ప్రతి పేద కుటుంబానికి చెందిన మహిళకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.30వేలు, కేంద్రం నుంచి రూ.లక్ష కలిపి రూ. 1.30 లక్షలు ఖాతాలో పడతాయని వివరించారు.

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో, గద్వాల జిల్లా అలంపూర్‌లో జరిగిన జనజాతర సభల్లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ లోక్‌సభ ఎన్నికలు విభిన్న సిద్ధాంతాలున్న రెండు సమూహాల మధ్య జరుగుతున్న యుద్ధం అని.. ఓవైపు రాజ్యాంగాన్ని రక్షించేందుకు 'ఇండియా' కూటమి, ఇంకోవైపు రాజ్యాంగాన్ని మార్చే ప్రణాళికలో ఉన్న ఎన్డీయే కూటమి నిలబడ్డాయని పేర్కొన్నారు. "దేశంలోని పేదలు, దళితులు, ఆదివాసీలు, బలహీనవర్గాల కోసం అంబేద్కర్, మహాత్మా గా?ంధీ, నెహ్రూ రూపొందించిన రాజ్యాంగాన్ని బీజేపీ నలిపివేయాలని చూస్తోంది. ఆర్ఎసఎసతో కలిసి రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోంది" అని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అగ్నిపథ్' పథకం రిజర్వేషన్ల రద్దు అమల్లో భాగమేనని ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటూ బీజేపీ నేతలు సూటిగానే ప్రజలకు చెబుతున్నారని.. రిజర్వేషన్లు తీసేయాలని బీజేపీలోని పెద్ద పెద్ద నాయకులు, సంఘ్ ముఖ్య నాయకుడు తరచూ మాట్లాడుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తామని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. రైతుల రుణాలను ఎన్నడూ మాఫీ చేయని మోదీ ప్రభుత్వం.. అదానీ, అంబానీ కుటుంబాలకు చెందిన రూ.16 లక్షల కోట్ల రుణాన్ని మాఫీ చేసిందని, ఈ మొత్తం.. ఉపాధి హామీ పథకాన్ని 24 ఏళ్ల పాటు అమలు చేయడానికి అయ్యే నిధులతో సమనం అని అన్నారు.

దేశ జనాభాలో వెనుకబడిన వర్గాలు 50%, దళితులు, మైనారిటీలు 15% చొప్పున, ఆదివాసీలు 8%, అగ్రకుల పేదలు ఐదు నుంచి ఆరు శాతం మేరకు ఉన్నారని.. మొత్తంగా 90 శాతానికి పైగా ఉన్న ఈ వర్గాల వారు దేశంలో పేరున్న ఏ సంస్థల్లోనూ కనిపించరని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్న 90 మంది బ్యూరోక్రాట్లలో ఓబీసీలు, దళితులు ముగ్గురు చొప్పున, ఆదివాసీల నుంచి ఒకరు మాత్రమే ఉన్నారని.. పైగా వారికి ఇచ్చినవీ చిన్న చిన్న మంత్రిత్వ శాఖల్లోని పోస్టులేనని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే జన గణన, ఆర్థిక సర్వే చేస్తామని.. ప్రతి సంస్థనూ సర్వే చేస్తామని, ఫలితంగా 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రకుల పేదల వద్ద ఉన్న సంప ద ఎంత? కొద్ది మంది ధనవంతుల చేతుల్లో ఉన్న సంపద ఎంత? అన్నది తేలిపోతుందన్నారు. జన గణన, ఆర్థిక సర్వే తర్వాత దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుందని, క్రాంతికారీ రాజకీయాలు నడుస్తాయని చెప్పారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు, అగ్రకుల పేదలు 90 శాతానికి పైగా ఉన్నప్పుడు రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదన్న నిబంధన అర్థరహితమన్నారు. రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేసి 50శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుతామని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తివేస్తామంటూ ప్రధాని మోదీ ఇంతవరకు ఎక్కడా చెప్పలేదని, రిజర్వేషన్ల అమలుకు ఆయన వ్యతిరేకమని విమర్శించారు.

### నిరుద్యోగుల కోసం ప్రత్యేక పథకం

తాము అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా ఉన్న డిగ్రీ, డిప్లొమా చేసిన నిరుద్యోగుల కోసం 'పెహలీ నౌకరీ పక్కా' (మొదటి ఉద్యోగం గ్యారెంటీ) పేరుతో సరికొత్త పథకం తీసుకొస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, ప్రభుత్వాస్పత్రులు, విద్యాసంస్థలు, యూనివర్శిటీల్లో నిరుద్యోగులకు అప్రెంటిషషిప్ కింద ఏడాది పాటు 'మొదటి ఉద్యోగం' దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు వారి కి ఏడాది పాటు నెలకు రూ. 8,500 చొప్పున రూ.లక్ష మొత్తం వారి బ్యాంకుఅకౌంట్లలో పడుతుందని చెప్పారు. అప్రెంటిసషిప్ కాలంలో ఆయా చోట్ల మంచిగా పని చేస్తే ఉద్యోగం పర్మినెంట్ కూడా అవుతుందని వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, తాము అధికారంలోకి రాగానే అన్నింటినీ భర్తీచేస్తామని చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకొచ్చాక ఆదివాసీల హక్కులకు రక్షణ కల్పిస్తాయని హామీ ఇచ్చారు. ఈ మేరకు తెలంగాణలోని ఆదివాసీలు, దళితులకు వారి భూముల పరంగా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం రోజుకు ఇస్తున్న రూ.250ని రూ.400కు పెంచుతామని ప్రకటించారు.. ఆశా, అంగన్ వాడీల ఆమ్‌దానీని రెట్టింపు చేస్తామని చెప్పారు.

### బీజేపీ చిమ్మిన విద్వేషాల వీధిలో ప్రేమ దుకాణాన్ని తెరిచాం

దేశ ప్రజల మధ్య మోదీ ప్రభుత్వం విద్వేషాన్ని పెంచిందని, అన్నదమ్ముల మధ్య కూడా చిచ్చు పెట్టిందని ఇదంతా 'భారత్ జోడో' యాత్రలో తాను ప్రజల ద్వారానే తెలుసుకున్నానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీరు దాకా 4వేల కి.మీ మేర సాగించిన ఆ పాదయాత్రలో భాగంగా తాను ఎంతో మందిని కలిశానని చెప్పారు. బీజేపీ సృష్టించిన విద్వేషాల వీధిలో తాము ప్రేమ దుకాణాన్ని తెరిచామన్నారు. విద్వేషాలతో దేశానికి ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదని, ప్రేమతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన చెప్పారు.

### దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాల అమలు

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల్లో పేదలకు ఎంతో మేలు చేసిందని రాహుల్ చెప్పారు. నిరుద్యోగులకు 30వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఆరోగ్య బీమా పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందని, గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని, పేదలకు 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్తునూ అమ లు చేస్తోందని కొనియాడారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలవుతున్న పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనపు రిజర్వేషన్లు!

ముస్లిం రిజర్వేషన్లు తొలగించి వారికి ఇస్తాం
రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఫేక్ వీడియోలు
వాటిని షేర్ చేసిన సీఎం రేవంత్
పోలీసులు ఆయన వెంట పడరా?
తెలంగాణలో బీజేపీకి 10 సీట్లు ఖాయం
రాహుల్ గాంధీకి ఏటీఎంలా తెలంగాణ మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే
కాగజ్‌నగర్, నిజామాబాద్, సికింద్రాబాద్ సభల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

ఆసిఫాబాద్/నిజామాబాద్/హైదరాబాద్ సిటీ, మే 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఏటీఎంలా ఉపయోగపడుతోందని కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ఆరోపించారు. ఇక్కడ ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట రూ.కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తున్నారన్నారు. ఆర్ఆర్ అంటే రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ట్యాక్స్ అని.. కాంగ్రెస్ పాలన అంటేనే ఇలా ఉంటుందని విమర్శించారు. ఎండలు పెరగ్గానే రాహుల్ బాబా థాయ్‌లాండ్, బ్యాంకాక్ విహారయాత్రలకు వెళ్లిపోతారని చెప్పారు. రాహుల్ బాబా లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే ముస్లింలను పెంచి పోషించడమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అదనంగా వాటిని వర్తింపజేస్తామని ప్రకటించారు. మూడోసారి మోదీ వస్తే రిజర్వేషన్లు తీసేస్తారని కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అవి తప్పుడు ప్రచారాలని, ఈ పదేళ్లలో రిజర్వేషన్లు ఏమైనా తీసేశారా!? అని ప్రశ్నించారు. ఇండియా కూటమికి అసలు నాయకత్వమే లేదని, కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల కోట్ల మేర అవినీతి జరిగిందని ఆరోపించారు. అవినీతి కాంగ్రెస్ కావాలా? సీఎంగా, పీఎంగా 23 ఏళ్లు పాలించినా.. ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేని మోదీ కావాలా? అని ప్రజలను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని పెంచి పోషించిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని, నక్సలిజాన్ని పూర్తిగా అణచివేశామని వెల్లడించారు. ఆదివారం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో, నిజామాబాద్‌లోని గిరిరాజ్ కళాశాలలో, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభల్లో అమిత్ షా ప్రసంగించారు. సికింద్రాబాద్ సభలో 'పెద్దమ్మ తల్లి'కి నమస్కారాలు చేస్తూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కరోనా సమయంలో ప్రజలందరికీ ఉచితంగా టీకాలు అందజేస్తే.. రాహుల్‌బాబా వ్యాక్సిన్లపైనా దుష్ప్రచారం చేశాడని, చివరికి ఆయన, సోదరి కలిసి చీకట్లో టీకాలు వేయించుకున్నారని చెప్పారు.

### 40 వేల కోట్లతో అభివృద్ధి

తెలంగాణలో రూ.40 వేల కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు అమిత్ షా తెలిపారు. ఇందులో మంచిర్యాల నుంచి ఉట్నూరు మీదుగా ఆదిలాబాద్‌కు బ్రాడ్‌గేజ్ రైల్వే నిర్మాణం కూడా ఉందన్నారు. బీజేపీ హయాంలో చేపట్టిన ప్రత్యేక నిబంధనలతోనే పరిశ్రమల పునరుద్ధరణ జరిగినట్లు చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణ లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను పెంచుతామన్నారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీకి 10 సీట్లు పక్కాగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఘనంగా నిర్వహిస్తోందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆ విషయం జోలికి వెళ్లవని, ఒవైసీ వాటిని విమోచన దినోత్సవం చేయనిస్తాడా? అని ప్రశ్నించారు.

### కాంగ్రెస్ పాలన అవినీతిమయం

దేశంలో 70 ఏళ్లు కొనసాగిన కాంగ్రెస్ పాలన అంతా అవినీతిమయమని షా ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్ల అవినీతి చేసిందన్నారు. రామ మందిర నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం 70 ఏళ్ల పాటు నాన్చుడు ధోరణి అవలంబించిందని.. 2019లో బీజేపీ సర్కారు రెండోసారి కొలువుదీరగానే ప్రధాని మోదీ రామాలయం నిర్మించారని చెప్పారు. మందిరం ప్రారంభోత్సవానికి రాహుల్, ఖర్గేను ఆహ్వానించినా రాలేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తెలంగాణ ప్రజలకు, కశ్మీర్‌కు సంబంధం ఏంటనడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. కశ్మీరు ప్రజలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యం ఇచ్చేందుకు ఆర్టికల్ 370ని రద్దు చేశామన్నారు. ఐదేళ్లు గడిచినా.. కశ్మీర్‌లో ఎలాంటి సమస్యలు రాలేదని అమిత్ షా గుర్తుచేశారు. తాము అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకుంటామని రాహుల్ చెబుతున్నారని.. అసలు ఆ పార్టీ అధికారంలోకి వచ్చేదే లేదని ఎద్దేవా చేశారు. ఇక అసదుద్దీన్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఏబీసీగా అభివర్ణించారు. ఏ అంటే అసదుద్దీన్ ఒవైసీ, బీ అంటే బీఆర్ఎస్, సీ అంటే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మజ్లిసను ఈ రెండు పార్టీలు వ్యతిరేకించవన్నారు. వీరంతా ముస్లిం ఓట్ల కోసమే పనిచేస్తారని తెలిపారు. రిజర్వేషన్లపై తన ప్రసంగాలపైనే ఫేక్ వీడియోలు సృష్టించారని.. వాటిని సీఎం రేవంత్‌రెడ్డి కూడా షేర్ చేశారని షా చెప్పారు. ఈ వీడియోలపై ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు. ఫేక్ వీడియోలు తయారు చేస్తే సీఎం వెంట పడకుండా ఉంటారా!? అని ప్రశ్నించారు. తెలంగాణలో మీట నొక్కితే కాంగ్రెసకు ఇటలీలో షాక్ తగలాలని అమిత్ షా అన్నారు.

### పసుపు బోర్డు ఇందూరులోనే

పసుపు బోర్డును ఇందూరులోనే ఏర్పాటు చేస్తామని అమిత్ షా ప్రకటించారు. ఈ బోర్డు కోసం ఎంపీ అర్వింద్ ఎంతో కష్టపడ్డారని.. ప్రధాని వెంట పడి ఏర్పాటు చేసే విధంగా చూశారని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే పార్లమెంట్ పరిధిలోని రెండు చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హోంమంత్రి ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయాల వల్లనే ఈ ఫ్యాక్టరీలు మూతపడ్డాయన్నారు. బీడీ కార్మికుల కోసం ప్రత్యేకంగా ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు.

# కాంగ్రెస్ ఐదేళ్లూ ఉండదు



ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలిచేది బీఆర్ఎస్సే
తెలంగాణ ఉద్యమం ఇంకా అయిపోలేదు
రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మిగిలే ఉంది
కాంగ్రెస్ సర్కారుకు తోక.. తొండం తెలవదు
తులం బంగారం తుస్.. రాహుల్‌వి అబద్ధాలే
నీళ్ల తరలింపు కుట్రపై సప్పుడు చేయని రేవంత్
నేను సీఎంగా ఉన్నప్పుడు ఒప్పుకోలేదు
నూకలు తినమన్న మోదీకెందుకు ఓటెయ్యాలి?
ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని చిత్తుచేయాలి
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలు

**హుజూరాబాద్/వీణవంక/జగిత్యాల, మే 5:**

"కాంగ్రెస్ పాలనపై నాలుగైదు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ సర్కారు పనైపోయింది. ఐదేళ్లు కొనసాగే పరిస్థితి లేదు. అతి తొందరలోనే కాంగ్రెస్ సర్కారు ట్రాక్ తప్పింది. ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకుల చేతగానితనమే ఇందుకు కారణం. ఎప్పుడు ఎన్నికలొచ్చినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే" అని బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం ఇంకా అయిపోలేదని, పునర్నిర్మాణ ప్రక్రియ మిగిలే ఉందని స్పష్టం చేశారు. తాను చేస్తున్న బస్సుయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. కాంగ్రెస్, బీజేపీలు కుతంత్రంతో 48 గంటల పాటు ప్రచారాన్ని ఆపించాయని విమర్శించారు. రైతులు నాట్లు వేసేప్పుడే బీఆర్ఎస్ సర్కారు రైతుబంధు ఇస్తే.. కాంగ్రెస్ హయాంలో వడ్లు అమ్ముకుంటున్నా డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఆదివారం ఆయన కరీంనగర్ జిల్లా వీణవంకలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో, జగిత్యాలలో జరిగిన రోడ్‌షోలలో మాట్లాడారు. "గోదావరి నీళ్లను కర్ణాటక, తమిళనాడుకు తరలించేందుకు కుట్రలు జరుగుతున్నాయి. నేను సీఎంగా ఉన్నప్పుడు ప్రధాని మోదీ ఢిల్లీలో మీటింగ్‌కు పిలిచి అడిగితే, నేను ఒప్పుకోలేదు. తెలంగాణ నీటి వాటాను తేల్చాకే మాట్లాడతానని సూటిగా చెప్పాను. మోదీ మీటింగ్‌కు హాజరుకాలేదు. ఇప్పుడు ఆ కుట్రలు ముమ్మరమయ్యాయి. సీఎం రేవంత్ మాత్రం సప్పుడు చేయడం లేదు'' అని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ అసూయపడేలా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ వచ్చాక.. రూ.వెయ్యి కోట్లతో వచ్చిన ఓ ఐటీ ప్రాజెక్టు తమిళనాడుకు వెళ్లిపోయిందని విమర్శించారు. 'కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది. ఐదు నెలలు గడిచినా.. ఆరు గ్యారెంటీలు.. పింఛన్ పెంపు లేనేలేదు. కరెంటు కోతలతో ఓ అల్యూమినియం కంపెనీ వేరే ప్రాంతానికి తరలిపోయేందుకు ప్రయత్నిస్తోంది" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రజల్ని నూకలు తినమన్న మోదీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. "కాంగ్రెస్ సర్కారుకు తోక, తొండం తెలియదు. బీఆర్ఎస్ హయాంలో వరద కాల్వను రిజర్వాయర్‌గా చేసుకున్నాం. ఇప్పుడు వరదకాల్వలను ఎండబెట్టారు. ఐదు నెలల్లోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ సర్కారు ఆగమాగం చేసింది" అని కేసీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పిన వరికి రూ.500 బోనస్ అంతా బోగస్ అని.. కల్యాణలక్ష్మితో తులం బంగారం తుస్ అని ఎద్దేవా చేశారు. పేద విద్యార్థులకు రూ.20 లక్షల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగిపోయాయని, గురుకులాల విద్యార్థులు కలుషితాహారం తిని అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. నిర్మల్ బహిరంగ సభలో రాహుల్ అబద్ధాలు చెప్పారని కేసీఆర్ విమర్శించారు. రూ.25 వేలు మహిళల ఖాతాల్లో వేస్తున్నామని రాహుల్ చెప్పారని, ఎవరి ఖాతాలోనైనా డబ్బులు పడ్డాయా? అని ప్రశ్నించారు. నిజామాబాద్‌కు ఎంపీగా అర్వింద్ చేసిందేమీ లేదని, పసుపుబోర్డు రాలేదని, దక్కన్ షుగర్‌ను తెరవలేదని విమర్శించారు. రేవంత్ సర్కారు జగిత్యాల జిల్లాను తీసేస్తామంటోందని.. జగిత్యాల జిల్లాగా ఉండాలంటే నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను, పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను, కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

### టీ తాగి.. సెల్ఫీలకు చాన్సిచ్చిన కేసీఆర్

మల్యాల, మే 5: నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారానికి బస్సుయాత్రగా బయలుదేరిన కేసీఆర్ మార్గమధ్యంలో జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద ఆగారు. ఇక్కడి టీపాయింట్‌లో దాదాపు గంటపాటు కూర్చుని, టీ తాగారు. సమోసాలు తెప్పించుకుని తిన్నారు. ఈ సందర్భంగా తనతో సెల్ఫీలు దిగడానికి వచ్చిన ప్రజలు, చిన్నారులకు కేసీఆర్ అవకాశమిచ్చారు. వారితో ముచ్చటించారు. ఓ దశలో భద్రతాసిబ్బంది ప్రజలను తోసివేయడంపై స్థానిక నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రతా సిబ్బందిని ఎందుకు వారించలేదన్నట్లు విమర్శిస్తూ.. "మీలాంటి నాయకుల వల్లే పార్టీ అధికారం కోల్పోయింది" అని మండిపడ్డారు.

# కఠినంగా 'నీట్'!

ఫిజిక్స్‌లో తికమక పెట్టే ప్రశ్నలు
తెలంగాణలో 80 వేల మంది హాజరు
దేశంలో లక్షకుపైగా ఎంబీబీఎస్ సీట్లు
ఒక్కో సీటుకు 21 మంది పోటీ
నెలాఖర్లో 'కీ'.. జూన్ 14న ఫలితాలు

**హైదరాబాద్, మే 5:**

ఎంబీబీఎస్, ఆయుష్, బీడీఎసలో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది పైచిలుకు విద్యార్థులు హాజరైనట్లు సమాచారం. ఈసారి ప్రశ్నపత్రం చాలా కఠినంగా ఉందని, ముఖ్యంగా ఫిజిక్స్‌లో కఠినమైన ప్రశ్నలు ఇచ్చినట్లు నీట్ నిపుణులు చెబుతున్నారు. మొత్తం 720 మార్కులకు ఈసారి 700 దాటడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు వస్తే చాలని పేర్కొంటున్నారు. ఫలితాలు జూన్ 14న వెల్లడిస్తామని జాతీయ పరీక్ష సంస్థ ప్రకటించింది. ఈ నెలాఖరులోగా నీట్ 'కీ' విడుదలయ్యే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా 704 మెడికల్ కాలేజీల్లో 1,07,948 ఎంబీబీస్ సీట్లున్నాయి. ఒక్కో సీటుకు సగటున 21 మంది పోటీ పడుతున్నారు. ఈ ఏడాది కూడా అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ మంది నీట్‌కు హాజరయ్యారు. 13 లక్షల మంది అమ్మాయిలు, 10 లక్షల మంది అబ్బాయిలు ఉన్నారు.

### కఠినంగా ఫిజిక్స్ ప్రశ్నలు

నీట్‌లో గత రెండుసార్లు కెమిస్ట్రీ ప్రశ్నలు చాలా కఠినంగా ఉండగా ఫిజిక్స్ తేలిగ్గా ఇచ్చారు. ఈసారి ఫిజిక్స్‌లో థియరీటికల్, ట్విస్ట్ చేసి ప్రశ్నలు ఎక్కువగా ఇచ్చారని, ఈ తరహా ప్రశ్నలను అర్థం చేసుకొని జవాబు ఇవ్వడానికి ఎక్కువ సమయం పడుతుందని విద్యార్థులు అంటున్నారు. కెమిస్ట్రీ ప్రశ్నలు తేలిగ్గా ఇచ్చారని చెబుతున్నారు. జువాలజీ నుంచి రెండు ప్రశ్నలు సిలబ్‌సలో లేనివి ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. ఇప్పటిదాకా బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో వచ్చిన మార్కుల క్రమాన్ని బట్టి మొదటి ర్యాంకు ఇచ్చేవారు. ఈసారి ఆ పద్ధతి మార్చారు. బోటనీ, జువాలజీలో అందరూ సరైన జవాబులిచ్చి.. సమంగా మార్కులు సా?ధిస్తున్నారు. దాంతో కఠినంగా ఉండే ఫిజిక్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా మొదటి ర్యాంకును నిర్ణయించనున్నారు.

440-450 వస్తే కన్వీనర్ సీటు ఖాయం!

ఈ ఏడాది పూర్తి మార్కులు (720) సాధించడం సాధ్యం కాకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో రెండుసార్లు 710-720 మధ్య చాలామంది స్కోర్ చేశారని, ఈసారి 700 దాటడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో 8,490 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. ఈ ఏడాది మరికొన్ని పెరిగి 9 వేలకు చేరే అవకాశం ఉంది. రాష్ట్రం నుంచి ఈ ఏడాది సుమారు 80 వేల మంది పరీక్ష రాసినట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు వస్తే చాలని నిపుణులు చెబుతున్నారు. గత ఏడాది 450 మార్కుల వరకు ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీటు వచ్చింది. నీట్ రాసిన విద్యార్థుల సంఖ్య బట్టి తెలంగాణలో ఒక్కో సీటుకు సగటున 8 మంది పోటీపడుతున్నారు.



### ఇన్విజిలేటర్లతో చిక్కులు!

మెజారిటీ పరీక్షా కేంద్రాలను సీబీఎసఈ స్కూళ్లలో ఏర్పాటు చేశారు. అక్కడ ఇన్విజిలేటర్లుగా వచ్చినవారికి సరైన శిక్షణ ఇవ్వలేదని, కొన్నిచోట్ల వారు బాగా డిస్ట్రర్బ్ చేశారని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ మెరిడియన్ స్కూల్ పరీక్షా కేంద్రంలో గడియారం సరైన సమయం చూపకపోవడంతో 20 నిమిషాలు ఆలస్యంగా పేపరు ఇచ్చారు. నీట్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు జరిగింది. పరీక్షా కేంద్రానికి గంట ముందే రావాలన్న నిబంధన ఉంది. 1.30 తర్వాత విద్యార్థులను పరీక్షా హాలులోకి అనుమతించలేదు. ఎండకు విద్యార్థులు, తల్లిదండ్రులు అల్లాడిపోయారు. కొన్ని కేంద్రాల్లో మంచినీటి సదుపాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు.

ఫిజిక్స్ బాగా ఇబ్బంది పెట్టింది

ఎప్పుడూ రసాయనశాస్త్రం నుంచి కఠినమైన, తికమకపెట్టే ప్రశ్నలు అడిగేవారు. ఈసారి భౌతికశాస్త్రం నుంచి అటువంటి ప్రశ్నలు అడిగారు. గతంలో మాదిరిగా ఎక్కువ స్కోర్ చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. 700 మార్కులు పైగా తెచ్చుకోవడం ఈసారి అంత తేలిక కాదు. మన దగ్గర 80 వేల మంది హాజరైతే 20 వేల మందే చాలా గట్టిగా ప్రిపేర్ అయ్యేవారుంటారు. 440 మార్కులపైన తెచ్చుకోగలిగితే కన్వీనర్ కోటాలో సీటు వస్తుంది. గత ఏడాది నీట్ కటాఫ్ 137 మార్కులు ఉండగా.. ఈసారి అది 140-145 మధ్య ఉండే అవకాశం కనిపిస్తోంది.

## జోరుగా బిజెపి పార్టీ ఇంటింటి ప్రచారం



ఇంటింటికి మోదీ,గడప గడపకు బీజేపీ
గ్రామాలకు వచ్చే నిధులన్నీ మోదీ ఇచ్చినవే
ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని కావడం కాయం
చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయ దుందుభి మోగించడం ఖాయం
చౌడాపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడపూర్ మండలంలోని కిష్టంపల్లి గ్రామంలో ఆదివారం రోజున చౌడాపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య ఆధ్వర్యంలో ఇంటింటి కి బిజెపి పార్టీ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ గతపదేళ్లలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసారని,ఆర్థికంగా 5వ స్థానం లో ఉన్న భారత్ ను మొదటి స్థానంలో ఉంచడమే మోడీ లక్ష్యమని అన్నారు,గ్రామీణ ప్రాంతాలకు మోడీ చాలా రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారు,కరోన కష్ట సమయంలో మోడీ తీసుకున్న నిర్ణయం వల్లే ప్రస్తుతం మనం అంతా ఇలా బతికి ఉన్నాం,రెండు దోసుల కొవిడ్ 19 వాక్సిన్ ఉచితంగా అందించారు,ప్రత్యేక నిధులు కేటాయెంచి గ్రామాలు అభివృద్ధి చెందడం కోసం మోడీ ఎంతగానో కృషి చేస్తున్నారు,

రాబోయే ఐదేళ్లలో అవినీతి రహిత పాలన ను అందించడమే బీజేపీ లక్ష్యమని అన్నారు,

మరోసారి నరేంద్రమోడీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని,అందులో చేవెళ్ల పార్లమెంట్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి భారీ మెజార్టీ తో గేలిపిద్ధం




-తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు

ఈ సందర్భ%శీ%గా మాట్లాడుతూ తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రతి పార్లమెంట్ పరిధిలో అన్ని గ్రామాలు కు అతిక నిధులు తెచ్చే సత్తా ఉన్న నాయకుడు రఘురామ్ రెడ్డి అని అన్నారు

కాంగ్రెస్ పార్టీతోనే ఆనాటి నుండి నేటి వరకు ఇందిరా గాంధీ హయాంలో ప్రభుత్వ భూములను పంచిపెట్టడమే కాకుండా వైఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి చేపట్టిన భూపంపిణీ వంటి అభివృద్ధి పథకాలతో దళిత జాతులు అభివృద్ధి చెందాయి అని అన్నారు

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిస్వార్థ ప్రజా నాయకుడు రఘురామ్ రెడ్డి కి మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆయన కోరారుదేశ ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుకాంగ్రెస్ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని, అందుకోసం ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి కు ఓటు వేసి గెలిపించాలని కోరారురాబోయే 7 రోజుల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కరపత్రాలు పంచుతూ కృషి చేయాలని అన్నారు

ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రం లో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం యువ జన నాయకులు, మంగీలాల్ చౌవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం...

ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ ఆయిల్ కుమార్
ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించుకుందాం ..

ప్రజా గొంతుక /మే 05(రంగా రెడ్డి జిల్లా బ్యూరో)





చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, భారీ మెజారిటీతో గెలిచేందుకు శంషాబాద్ 6వ వార్డ్ ఇంటింటి ప్రచారంలో శంషాబాద్ కౌన్సిలర్ వై.కుమార్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .ఇంటింటి ప్రచారంలో కారు ప్రచారం కొనసాగుతుంది. రాష్ట్ర ప్రజలు సైతం కెసిఆర్ ను కోరుకుంటున్నారని కౌన్సిలర్ ఆయిల్ కుమార్ అన్నారు.శంషాబాద్ మున్సిపాలిటీ లోని 6వ వార్డులలో ఆరో వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ఏంపి కాసాని జ్ఞానేశ్వర్ని భారీ మెజారిటీతో గెలిపించాలనీ ఓటర్లను కోరారు. బిజెపి, కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉచిత బస్సు తప్ప మరి ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రం కాంగ్రెస్ అధికారంలో కీ వచ్చిన వెంటనే కరువు తండావిస్తుండన్నారు. దీనితో రాష్ట్ర ప్రజలు, రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాల్సిన భాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులుబొబ్బిలి దీపక్, రవి గుప్తా, రాహుల్ అప్ప,పాల్గొన్నారు.

# క్యాడర్లో నయా జోష్....!








## జోరుగా పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డి తనయుడు యువ నాయకుడు, డైనమిక్ లీడర్, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ క్యాడర్లో నయా జోష్ నింపుతున్నారు.జనగామ డిసిసి జనగాం జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ,ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో పోచన్నపేట ,కట్కూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కిసాన్ కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నిడిగొండ శ్రీనివాస్ లు పాల్గొని, ఇంటింటికి వెళ్లి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా , హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు .కాంగ్రెస్ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ప్రజలు రాష్ట్రం నుండి కెసిఆర్ పరిపాలన తరిమికొట్టి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పట్టం కట్టారన్నారు

మరోసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారం రైతు రుణమాఫీ, వడ్ల కు మద్దతు ధరతో పాటు బోనస్, రైతుబంధు ఇస్తుందని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేస్తుందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి, చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కట్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకిరెడ్డి శ్రీధర్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్ల నాగుల వెంకట చారి, బాలకిషన్ గౌడ్, మహాత్మ చారి, మల్లవరం అరవింద్ రెడ్డి, వేముల వెంకట్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, దిడిగా రమేష్, పిట్టల శ్రీనివాస్ ,సిల్వర్ బిక్షపతి, మల్లయ్య , గుడుగుల సతీష్, కట్కూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జ అభి గౌడ్, ప్రెసిడెంట్ బుల్లి అజయ్ కుమార్, జంగా లక్ష్మయ్య , గడిపి మధు, ముద్రోజు బుచ్చయ్య చారి ,మంగళ చంద్రయ్య, దుద్దెడ ఐలయ్య, తమ్మడి ఆంజనేయులు,నిడిగొండ శ్రీమణి చంద్ర ,దుల్మిట సంజయ్ నంద, బొడ్డు శ్రీకాంత్, ఏనుగులకుంట్ల ప్రశాంత్, ముసిని సుధాకర్, మరి కింది గణేష్, బొడ్డు శ్రీకాంత్ ,ముసిని అఖిల్ గౌడ్ ,పాషికంటి అఖిల్ ,బొడ్డు రమాకాంత్ ,మేక ఆంజనేయులు, మేక బొడ్డు అజయ్, తమ్మిడి యుగంధర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్. ఆర్.సి మరో ముందడుగు

-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పూజరి సత్యనారాయణ
-హర్షద్వానాల మధ్య ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య
- ఊసరవెల్లులకు అవకాశమే లేదని స్పష్టం,భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా
- 6వ తేదీ సోమవారం నామినేషన్,పెద్ద ఎత్తున తరలిరావాలని శ్రేణులకు పిలుపు

ప్రజా గొంతుక ప్రతినిధి/హన్మకొండ:

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి) తరపున ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ ఎంఈఓ పూజరి సత్యనారాయణ పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నది.హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉచత శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య,రాష్ట్ర కార్యదర్శి మాంచాలక్కాతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హన్మకొండ పట్టణంలోని మున్నూరు కాపు సంఘం సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో సబికుల హర్షద్వానాల మధ్య పూజరి సత్యనారాయణ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం చేస్తున్న అనేక చర్యల ద్వారా పార్టీలను ప్రభుత్వాలను కదిలించిందని అన్నారు.ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలకు దూరంగా ఉన్న తమ %చీఎ=జ% సంస్థ పట్టభద్రుల ఎన్నికలలో పోటీ ఆనివార్యమని భావించి గెలిపే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని స్పష్టం చేశారు.సంఘాలను,సంస్థలను ఉపాధిగా మార్చుకుని అవినీతి అక్రమార్కులకు భజనలు చేసే బ్రోకర్ గాళ్లను,పదవుల కోసం పూటపుటకు రంగులు మార్చే ఊసరవెల్లులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైనదని పట్టభద్రులైన విద్యావంతులకు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులకు,ప్రజాప్రతినిధులకు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య పిలుపునిచ్చారు.మేధావులైన విద్యావంతులు మా ఎన్ హెచ్ ఆర్ సి బలపరిచిన అభ్యర్థి పూజరి సత్యనారాయణ ని భారీ మెజార్టీతో



గెలిపించాలని కోరారు.గెలుపు దిశగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సంస్థ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.హనుమకొండ పట్టణానికి చెందిన ఉన్నత విద్యావంతులు,సౌమ్యులు, సామాజిక ఉద్యమకారులు,రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పూజరి సత్యనారాయణ కల్మషం లేని వ్యక్తి అని,ప్రజా సమస్యల మీద పట్టున్న వ్యక్తి అని, పేద ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అని తెలిపారు.వారిని చట్టసభలకు పంపడం చాలా అవసరమని పేర్కొంటూ వారిని భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని పట్టభద్రులైన అన్ని వర్గాల విద్యావంతులకు మేధావులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షురాలు,జోనల్ కన్వీనర్లు బాలినే లక్ష్మి,బేతు శ్రీనివాస్,రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్,మాదాసు మొగిలయ్య,గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి గోరపూడి భాస్కరరావు,వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్,గ్రేటర్ నాయకులు గుణదల మురలీమోహన్,చిరంజీవి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉచత శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఇందిరా,అధికార ప్రతినిధి న్యాయవాది ఎర్రబెల్లి ఉషారాణి,జగన్మోహన్రావు,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి యశోద సభ్యులు నరేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

ప్రజా గుంతక మే 4 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

-ప్రజల కోసం కొట్లాడాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలి.
-ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వమేం పడిపోదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపిస్తాం.
-ఆడపిల్లల పెళ్ళికి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి ఇస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది.
-కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక జరిగిన లక్ష పెళ్లిళ్లకు లక్ష తులాల బంగారం బాకీ పడింది.
-బిజెపి వచ్చి పది సంవత్సరాల్లో ఎవరికి ఏం చేసింది.
ప్రజల మీద అధిక ధరలు మోపి జిఎస్టి వేసి నడ్డి విరిచింది. పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఆగం చేసింది.
-రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారు.
-కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి.
-ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ప్రజలకు చెప్పాలి.
రైతులను గాలికి వదిలేసారు. వడ్లు కొంటలేరు.
-ఎన్నికల ముందు ఇపుడు ఇవ్వనోడు... తర్వాత ఇస్తాడా... ఆలోచించాలి.
-నిరుద్యోగ యువతకు నెలకు నాలుగు వేలు ఇస్తానని తపించుకుంటున్నారు.
-విద్యార్థులకు యువ వికాసం పేరుతూ 5 లక్షల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఇవ్వలేదు.
-పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్పాలి
-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ హ్పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. ఆదివారం పిఏపల్లి మండలం అజ్మపురం గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతు....ప్రజల కోసం కొట్లాడాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలి అని ఆయన కోరారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వమేం పడిపోదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపిస్తాం అని అన్నారు.ఆడపిల్లల పెళ్ళికి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి ఇస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది అని తెలిపారు.బిజెపి వచ్చి పది సంవత్సరాల్లో ఎవరికి ఏం చేసింది.

ప్రజల మీద అధిక ధరలు మోపి జిఎస్టి వేసి నడ్డి విరిచింది. పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఆగం చేసింది అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు.కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షముగా ఉంటారు అని ఆయన తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి పిలుపునిచ్చారు.నియోజకర్గంలో నేతలు పోయినంత మాత్రాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారు అని అన్నారు.గేట్లు ఎత్తిన అంటే... ఎత్తల్సింది పార్టీ గేట్లు కాదు... ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలి అని తెలిపారు.రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారు అని అన్నారు.ఇస్తానన్న హామీలు వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారు.వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని... మాట తప్పారు.కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి.కాంగ్రెస్ మోసాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలి ఆయన పిలపునిచ్చారు.ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ప్రజలకు చెప్పాలి.రైతులను గాలికి వదిలేసారు. వడ్లు కొంటలేరు.ఎన్నికల ముందు ఇపుడు ఇవ్వనోడు... తర్వాత ఇస్తాడా... ఆలోచించాలి అని కోరారు.నిరుద్యోగ యువతకు నెలకు నాలుగు వేలు ఇస్తానని తపించుకుంటున్నారు అని అన్నారు.విద్యార్థులకు యువ వికాసం పేరుతూ 5 లక్షల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఇవ్వలేదు ఆయన అన్నారు.కాలేజీకి వెళ్లే ప్రతీ గర్ల్స్ స్టూడెంట్స్ కి ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు... ఎటూ పోయింది స్కూటీ అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెలుగురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యపు రావు,మాజి సర్పంచ్ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్, బొద్దుపల్లి మహేందర్, శ్రీను, వెంకటయ్య, కిషన్, శంకర్, వెంకటేష్,తదితరుల ఉన్నారు.

# మూడోసారి నరేంద్రమోదీ ప్రధానమంత్రి కావడం ఖాయం

- బీజేపీ తోనే దేశం అభివృద్ధి సాధ్యం
- భువనగిరి గడ్డపై కాషాయ జెండా ఎగరడం తథ్యం
- బీజేవైయం నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు బొల్లం అవినాష్

ప్రజా గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపికి డబుల్ డిజిట్ స్థానాలు ఖాయమని,బీజేపీ దూకుడును ఎవరు ఆపలేరని బీజేవైఎం నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు బొల్లం అవినాష్ అన్నారు.దేశంలో ప్రతి ఇంటా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండాలని ఆకాంక్షిస్తున్నారని దేశం విశ్వ గురు కావాలనే తపనతో ప్రధాని పని చేస్తున్నారని చెప్పారు.తెలంగాణలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పతనం మొదలైంది అన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీల మీద లేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వంద రోజుల్లో ఆరూ గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదని అన్నారు.తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే,పేదలకు న్యాయం జరగాలంటే అది బిజెపితోనే సాధ్యమన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.మండలంలోని ప్రతి బిజెపి కార్యకర్త బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే







కాంగ్రెస్ తోనే ఇందిరమ్మ రాజ్యం అభివృద్ధి సాధ్యం
జిల్లా నాయకులు బక్కని రాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు జంబు భీమయ్య

**కుల్కచర్ల ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యువ నాయకులు బక్కని రాములు,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జంబు భీమయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ముమ్మరంగా గడప గడపకు కాంగ్రెస్ కరపత్రాలతో ఇంటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల కుటుంబాలు బాగుపడాలి అంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి అన్నారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు చెప్పే దొంగ మాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదని అన్నారు.చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంబడే సార్వత్రిక ఎన్నికలలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ముఖ్యంగా రైతులకు 2లక్షల రుణమాఫీ ఆగస్టు లోపల పూర్తి చేస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.అదేవిధంగా ఇంకా అనేక సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుతాయని ధీమా వ్యక్తం చేశారు.కాబట్టి మే 13న జరగబోయే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రంజిత్ రెడ్డిని అధిక మెజారితో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల రమేష్,నక్క నరసింహులు,రాజు,చింతకాయల అనంతయ్య,గ్రామ సమాచార కార్యదర్శి బక్కని ఆనందు,భక్కని వెంకటయ్య,మాజీ వార్డ్ మెంబర్ మోత్కూరు వెంకటయ్య,గురుడు వెంకటయ్య,బక్కని వెంకటయ్య,జంబు నరసింహులు, సైదుపల్లి వెంకటయ్య,సైదుపల్లి అనంతయ్య,గురుడు వెంకటయ్య,బక్కని వెంకటయ్య, మోత్కూరు వెంకటేష్,బక్కని మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలను తొలగిస్తే ప్రజా ఉద్యమం

- దానికి నాయకత్వం వహించేది బీఆర్ఎస్
- తుగ్లక్‌ను మరిపిస్తున్న రేవంత్ పాలన
-ధరలు పెంచేసిన పిరమైన మోదీని గద్దెదించాలి
-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలరాజు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జిల్లాలను యథాతథంగా కొనసాగించకుంటే ఉద్యమం తప్పదని, దీనికి బీఆర్ఎస్ నాయకత్వం వహిస్తుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన జిల్లాలను అలాగే కొనసాగించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు పెంచేసిన 'పిర'మైన మోదీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం అచ్చంపేట పట్టణంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు విస్తృత ప్రచారం చేశారు.అయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు తో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నేతన్నలపై తమ వైఖరేంటో ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక గోదావరిలో నీళ్లు మాయమయ్యాయని, రాష్ట్రంలో బోర్లు ఎత్తిపోతున్నాయని, ప్రజలు గొంతెండి నీళ్ల కోసం అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతుల పంటలు ఎండిపోతున్నా సీఎం ఒక్కమాట కూడా మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గుమాలిన ప్రభుత్వం, తుగ్లక్ పాలనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. రుణమాఫీ, తులం బంగారం, రూ. 4 వేల పెన్షన్, స్కూటీలు ఇస్తానని చెప్పి పొంకనాల పోతిరెడ్డిలా డైలాగులు కొట్టారని ధ్వజమెత్తారు.

ఏ జిల్లాలను తొలగిస్తారు?

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే కొత్తగా 23 జిల్లాలు ఏర్పాటు చేశామని, ఇప్పుడేమో పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి చొప్పున 17 జిల్లాలే ఉండాలని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మండిపడ్డారు. అదే జరిగితే ఏ జిల్లాలు ఉంచుతారో, వేటిని తొలగిస్తారో ప్రజలకు చెప్పాలని నిలదీశారు.

తెలంగాణలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని విమర్శించారు. ఊసరవెల్లి రంగులు మారిస్తే రేవంత్‌రెడ్డి తేదీలు మారుస్తున్నారని దుమ్మెత్తిపోశారు. చిన్న జిల్లాల ఏర్పాటుతో అధికారులు ప్రజలకు చేరువయ్యారని, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు.

అంతా ఉల్టానే

కేసీఆర్ ఏం చేస్తే దానికి ఉల్టా చెయ్యాలని రేవంత్‌రెడ్డి లక్ష్యంగాపెట్టుకున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కేసీఆర్ రూ. 3వేలకోట్ల విలువైన బతుకమ్మ చీరలకు ఆర్డర్లు ఇచ్చి చేనేత నేతన్నల బతుకులు నిలబెట్టారని అయన ప్రశంసించారు. నేత కార్మికులు నెలకు రూ. 15 వేల నుంచి రూ. 20 వేలు సంపాదించుకుంటూ గౌరవప్రదంగా జీవించారని పేర్కొన్నారు. రేవంత్ వచ్చాక రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, బతుకమ్మ చీరలు కట్ చేశారని ఆగ్రహం మండిపడ్డారు. హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తే దానికి కనీసం దండ వేసి నివాళులు అర్పించకుండా తాళం వేసి చెరలో బంధించిన మూరు?డు సీఎం అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ విధానాలతో తిరిగి రైతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు రూ. 3 వేల కోట్ల ఆర్డర్లు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రూ. 6వేల కోట్ల ఆర్డర్లతో చీరలు తయారు చేయించాలని సవాలు విసిరారు. కవిత అరెస్ట్ తర్వాత బీఎస్పీ నేతల నుంచి ఒత్తిడి పెరగడంతో బీఆర్ఎస్‌లో చేరారని వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా లొంగలేదని తెలిపారు. పార్టీలో అన్ని పదవులు అనుభవించిన కేశవరావు, కడియం శ్రీహరి, రంజిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి అధికారం పోగానే పార్టీలు మారారని, అలాంటిది అధికారంలో లేకున్నా మాట ప్రకారం ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరడం గొప్ప విషయమని ఆయన గుర్తు చేశారు.

ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తేనే మనకు గౌరవం

కష్టకాలంలో బీఆర్ఎస్‌లో చేరి అండగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే పార్లమెంట్‌కు, బీఆర్ఎస్‌కు, మనకు గౌరవం పెరుగుతుందని అచ్చంపేట మున్సిపల్ చైర్ పర్సన్ నరసింహ గౌడ్ పేర్కొన్నారు. దేశం సుభిక్షంగా, ప్రశాంతంగా ఉండాలని, సుపరిపాలన, సమపాలన అందించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రెండు జాతీయ పార్టీలు (కాంగ్రెస్, బీజేపీ) రద్దు చేసే ప్రమాదమున్నదని హెచ్చరించారు. 35 పార్టీలను ఒప్పించి, తెలంగాణ సాధించిన కేసీఆర్‌తోనే దీనిని ఆపడం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివారు తండా బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు పాత్లవత్ రమేష్ నాయక్,శంకర్ మాదిగ,సంతోష్, పి.శివ నాయక్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా




నిర్వహించిన శంషాబాద్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు

రాజేంద్ర నగర్ /, ప్రజా గొంతుక

శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలోని టిఆర్ఎస్ నాయకులు ప్రజా నాయకుడు రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా బాణా సంచారలు పేలుస్తూ శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. శంషాబాద్ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ , ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ నీలామోహన్ నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ , ఎంపీటీసీ ఎంపీటీసీ గడ్డమీది యాదగిరి , మాజీ ఉప సర్పంచ్ ఆనెగోని స్వరూప గౌడ్ , నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగోని శ్రీకాంత్ గౌడ్ , గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు సహదేవ్ , పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెరువులో అడుగంటిన నీళ్లు చనిపోయిన చేపలు

అప్పుల పాలయ్యానని మత్స్య కార్మికుని ఆవేదన

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 5





మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచి రాజ్ పల్లి సమీపంలో గల పోచమ్మ కుంటలో నీళ్లు అడుగంటి చేపలు మృత్యువాత పడ్డాయి. ఈ సందర్భంగా మత్స్య కార్మికుడు రాజయ్య మాట్లాడుతూ తాను రెండు లక్షల రూపాయల విలువ గల చేపల సీడ్ పోచమ్మ కుంటలో వేశానని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా చేపలను రాత్రింబవళ్లు కాపలా కాస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా చెరువు కాపలా పెట్టి వారికి జీతాలు ఇస్తూ చేపలకు దాన వేస్తూ కాపాడుకుంటూ వస్తున్నానని అన్నారు. చెరువులో నీళ్లు అడగండి చేపలు చనిపోవడంతో తాను మూడు లక్షల రూపాయలు నష్టపోయానని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. చెరువు పక్కన గల రైతులు వేసంగి పంటకు సాగుకు నీరు తోడేయడంతో చెరువు అడుగంటి తనకు నష్టం వాటిల్లిందని వాపోయాడు.

తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

నాలుగేళ్లుగా కాపాడుకుంటూ వస్తున్న చేపలు అర్ధాంతరంగా మృత్యువాత పడడంతో తీరని నష్టం వాటిల్లిందని తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. ప్రభుత్వం ఇచ్చే చేపల సీడ్ నాసిరకంగా ఉండి చేపల ఎదుగుదల లేదని అన్నాడు. ప్రభుత్వం చేపల సీడ్ వంతుకు బదులుగా నేరుగా సొసైటీకి డబ్బులు అందజేస్తే బహిరంగ మార్కెట్లో దొరికే చేపల సీడ్ తెచ్చుకుంటే తమకు లాభదాయకంగా ఉంటుందని అన్నాడు. ప్రైవేట్ సీడ్ కంపెనీలలో చేపలు ఒక సంవత్సరంలోనే కిలో, కిలోన్నర వరకు పెరిగి మార్కెట్ లో డిమాండ్ ఉండి తమకు లాభాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేపల పెంపకం వల్ల నష్టపోయిన మత్స్య కార్మికులను ఆదుకునే దిశగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## బిజెపిని గెలిపిస్తే బీటెక్ కాలేజీ నిర్మిస్తా సింగరేణి ఇన్కమ్ టాక్స్ రద్దు చేపిస్తా





**వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనలో ఒరిగిందేమీ లేదు**

**రామకృష్ణాపూర్ బైక్ ర్యాలీలో పెద్దపల్లి పార్లమెంటు బిజెపి.అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

**ప్రజా గొంతుక న్యూస్.**

మంచిర్యాల జిల్లా.రామకృష్ణాపూర్ పట్టణములో ఆదివారం బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేర్రబెల్లి రఘునాథ్ తో కలిసి బైక్ ర్యాలీలో.పాల్గొని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సింగరేణి ఆసుపత్రి నాగార్జున క్వాటర్స్ బీజోన్ సెంటర్ రాజీవ్ చౌక్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోమాస.శ్రీనివాసు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీనీ ప్రధానమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అవినీతి ఆస్కారం లేకుండా భారతదేశాన్ని సురక్షితంగా నాయకుడని పేర్కొన్నారు వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనలొ ఇంతవరకు చెన్నూరు నియోజకవర్గం లో ఎవరు బాగుపడింది లేదని, ఏ ఒక్క పరిశ్రమ కూడా తేలేదని ప్రజలు కార్మికులు గ్రహించాలని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే.సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని బీటెక్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మిస్తానని మూడోసారి.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవడం ఖాయమని విద్యార్థులకు యువకులకు కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ టౌన్ ప్రెసిడెంట్ వేముల అశోక్. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజనీష్ జైన్ అసెంబ్లీ కన్వీనర్.దుర్గం అశోక్ . అక్కల రమేశ్. పట్టణ ఇన్చార్జి రేఖంధర్ వాణి . అందుగుల శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు చారి మాస్ సత్యనారాయణ బంగారు వేణుగోపాల్ ధనుసింగ్ వైద్య శ్రీనివాస్ ఓరిగంటి సాయికృష్ణ జి రెడ్డి కళాధర్ రెడ్డి .పాకాల ప్రభాకర్. సంతోషం నాయక్ బద్రి సతీష్ . జీడి ప్రభాకర్.మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి జిల్లా పట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలతనాయకులు గజ్జల వెంకన్న బద్రి శ్రీనివాస్ హనుమండ్ల శ్రీధర్. మామిడాల రాజయ్య. రెడ్డి. నాగరాజు. చంద్రమౌళి. స్రవంతి. పద్మ. శారద. కృష్ణ. వినయ్ కుమార్. అజయ్. రాజశేఖర్. తోట రవి. రాజబాబు. తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ కుటుంబం జైలుకే

**టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి**



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

ధనిక రాష్ట్రాన్ని 9 లక్షల కోట్ల అప్పుల పాలు చేసిన కేసీఆర్ కుటుంబం రాబోయే రోజుల్లో జైలు కూడు తినక తప్పదని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే బాగుపడిందని, లక్షల కోట్ల అప్పులు చేసి కాళేశ్వరాన్ని కమిషన్లకే పరిమితం చేశాడని ఆరోపించారు. లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు జైలుకు వెళ్లక తప్పదని, కవిత రాబోయే బతుకమ్మ పండుగను జైల్లోనే ఆడుతారని ఆమె ఎద్దేవా చేశారు. సంవత్సరం క్రితం మునుగోడు గడ్డపైన ఒక యుద్ధం జరిగిందని, ఆ యుద్ధంలో 500 కోట్ల రూపాయలు నిధులు తెప్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం సాధించారని అదే స్ఫూర్తితో చామల కిరణ్ కుమార్ రెడ్డిని నాలుగు లక్షల మెజార్టీతో గెలుస్తాడని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి ధీమా వ్యక్తం చేశారు.చామల గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని మునుగోడులో లక్ష ఓట్ల మెజార్టీ వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. 100 రోజుల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టించారని, రాబోయే కాలంలో ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. 10 ఏండ్లు పరిపాలించిన కేసీఆర్ కు 100 రోజులు ఓపిక లేకుండా అవాకులు చవాకులు పేలుతున్నాడని ప్రజలందరూ గమనిస్తున్నారని, మే 13 తారీకున ఓటుతో కేసీఆర్ కు బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. కేసీఆర్ లుచ్చా పనులు చేస్తేనే ప్రజలు తన్ని తరిమివేశారని సభలో ఒక వ్యక్తి గందరగోళం సృష్టించడానికి ప్రయత్నస్తే ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ బిజెపి పార్టీ వస్తే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్లు తీసేయాలని చూస్తుందని ప్రజలంతా గమనించి సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తీసుకువచ్చి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతారాని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరా రెడ్డిని రెండు లక్షల పైన మెజార్టీతో గెలుస్తాడని ఆమె అన్నారు.

## ఇల్లందు శాసనసభ్యులు కోరం కు పరామర్శ -సమ్మయ్య గౌడ్ చిలువేరు



**ప్రజా గొంతుక/ కేసముద్రం /మే/ 5**

ఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య తండ్రి మరణ వార్త విని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు తో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని కోరారు... తుమ్మల వెంట ఖమ్మం జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి గారు,కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ,సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్ తదితరులు

## స్వతంత్ర అభ్యర్థి పంతకాల శ్రీనివాస్ ని పెద్దపల్లి ఎమ్ పి గా గెలిపించండి

**ఓ .యు. జె ఏ సిటి. ఏ . జె ఏ సి నాయకులు**

**ప్రజా గొంతుక న్యూస్ :**

మంచిర్యాల ఆదివారం. జిల్లా ప్రెస్ క్లబ్ లో ఓ. యు. జె ఏ సి. టి .ఏ జె ఏ సి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వేల్పుల సంజయ్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు ప్రొఫెసర్ పంతకాల శ్రీనివాస్ ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో తన ఉద్యోగానికి రాజీనామా చేసి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు, బహుజనులందరు పంతకాల శ్రీనివాస్ బిస్కట్ గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా బీద ప్రజల బతుకులు మారలేదన్నారు. ఈ సారి బిస్కట్ గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ లో.శ్రీనివాస్ ని పంపినట్లైతే యువతకు ఉపాదితో పాటు పెద్దపల్లి పార్లమెంట్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు.అనంతరం కాంచర్ల బాద్రి ఓ యు జాక్ నాయకులు మాట్లాడుతూ 70 సంవత్సరాలు గా ప్రజలను ఓట్లు వేసి యంత్రాలుగానే చూస్తున్నారు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. అభివృద్ధి అనేది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో ఉన్న సబ్బండ వర్గాల ప్రజలను ఒక్కటే కోరుతావున్న

స్వాతంత్ర్య అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న పంతకాల శ్రీనివాస్ బిస్కెట్ గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం స్వతంత్ర అభ్యర్థి పంతకాల



శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సేవ చేయటానికి తన ఉద్యోగానికి రాజీనామా చేసి మీకు సేవ చేయటానికి బిస్కెట్ గుర్తుతో మీ ముందుకు వచ్చాను.కాబట్టి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి పాలకునిగా కాకుండా సేవకునిగా పనిచేస్తానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి ఎంపీ ఎంపీగా గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు

**కాసిపేట మండల ప్రచార సభలో ఎమ్మెల్యే ల.గడ్డం వినోద్ వివేక్**

ప్రజా గొంతుక.న్యూస్ మంచిర్యాల జిల్లా.కాసిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రచార సభల్లో భాగంగా కొండాపూర్ యప రైస్ మిల్ లో మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించినారు ఎస్సీ సెల్ అధ్యక్షులు గోలేటి స్వామి అధ్యక్షతన నాయకుల యొక్క సందేశం ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను గెలుపు కోసం ఏ విధంగా ప్రజలకు వివరించాలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు

**అనంతరం.చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకటస్వామి మాట్లాడుతూ**

కాకా వారసుడిగా గడ్డం వంశీ ని దీవించి పెద్దపల్లి పార్లమెంట్ కి ప్రజా దివేనతో పంపించాల అని.మన హక్కులు నిధులు ఉద్యోగాలు ఎంపీగా గెలిపిస్తే మన నియోజకవర్గానికి యువతకి.ఉపాధి కల్పిస్తారని పేర్కొన్నారు

**పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతు**

యువ నాయకుడుగా నాకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.ప్రజలకు నిస్వార్ధగా సేవ చేస్తా.అని.యువత కి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తా అని కాకా మనవడిగా గెలిపించాలని కోరినారు

**బెల్లంపల్లి శాసన సభ్యలు గడ్డం వినోద్ మాట్లాడుతూ**

అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను బారి మెజారిటీ తో ఈ మండల ప్రజలు గెలిపించారు అని వారి రుణం తీర్చుకుంటా అని నిరంతరం ప్రజా సేవకు ఈ మండల అభివృద్ధి కై పాటుపడతా ప్రతి ఒక్క అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని.6 గ్యారంటీలలో 5



అమలు చేస్తున్నాము రాబోయే కొద్ది రోజుల్లోనే మిగిలిన.గ్యారేంటి లను అమలు పరుస్తాము పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్క కార్యకర్త ఈ వారం రోజులు పార్టీ కోసం పనిచేయాలని పేర్కొన్నారు

ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు రత్నం ప్రదీప్ .మాజీ.సర్పంచులు..ఎంపీటీసీలు. వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## బిజెపిని గెలిపిస్తే బీటెక్ కాలేజీ నిర్మిస్తా సింగరేణి ఇన్కమ్ టాక్స్ రద్దు చేపిస్తా

**వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనలో ఒరిగిందేమీ లేదు**

**రామకృష్ణాపూర్ బైక్ ర్యాలీలో పెద్దపల్లి పార్లమెంటు బిజెపి.అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

**ప్రజా గొంతుక న్యూస్.**

మంచిర్యాల జిల్లా.రామకృష్ణాపూర్ పట్టణములో ఆదివారం బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేర్రబెల్లి రఘునాథ్ తో కలిసి బైక్ ర్యాలీలో.పాల్గొని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సింగరేణి ఆసుపత్రి నాగార్జున క్వాటర్స్ బీజోన్ సెంటర్ రాజీవ్ చౌక్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోమాస.శ్రీనివాసు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీనీ ప్రధానమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అవినీతి ఆస్కారం లేకుండా భారతదేశాన్ని సురక్షితంగా నాయకుడని పేర్కొన్నారు వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనలొ ఇంతవరకు చెన్నూరు నియోజకవర్గం లో ఎవరు బాగుపడింది లేదని, ఏ ఒక్క పరిశ్రమ కూడా తేలేదని ప్రజలు కార్మికులు గ్రహించాలని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే.సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని బీటెక్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మిస్తానని మూడోసారి.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవడం ఖాయమని విద్యార్థులకు యువకులకు కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ టౌన్ ప్రెసిడెంట్ వేముల అశోక్. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజనీష్ జైన్ అసెంబ్లీ కన్వీనర్.దుర్గం అశోక్ . అక్కల రమేశ్. పట్టణ ఇన్చార్జి రేఖంధర్ వాణి . అందుగుల శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు చారి మాస్ సత్యనారాయణ బంగారు వేణుగోపాల్ ధనుసింగ్ వైద్య శ్రీనివాస్ ఓరిగంటి సాయికృష్ణ జి రెడ్డి కళాధర్ రెడ్డి .పాకాల ప్రభాకర్. సంతోషం నాయక్ బద్రి సతీష్ . జీడి ప్రభాకర్.మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి జిల్లా పట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలత

నాయకులు గజ్జల వెంకన్న బద్రి శ్రీనివాస్ హనుమండ్ల శ్రీధర్. మామిడాల రాజయ్య. రెడ్డి. నాగరాజు. చంద్రమౌళి. స్రవంతి. పద్మ. శారద. కృష్ణ. వినయ్ కుమార్. అజయ్.



రాజశేఖర్. తోట రవి. రాజబాబు. తదితరులు పాల్గొన్నారు

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై వికలాంగుల ర్యాలీ

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు మేకల సమ్మయ్య ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని జిల్లా కేంద్రంలో వికలాంగుల త్రీ వీలర్ మోటార్ వెహికల్స్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకీ ముఖ్య అతిథి లుగా వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ అధ్యక్షుడు కోట మల్లికార్జున్ రావ్ మాట్లాడుతూ పెరిక కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప నిర్ణయం అని అందుకే పెరికల కి మద్దతు కాంగ్రెస్ కే అని అన్నారు.తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు మేకల సమ్మయ్య యాదవ్ మాట్లాడుతూ వికలాంగుల పై వివక్షను తొలగించడానికి కాంగ్రెస్

మేనిఫెస్టో లో వికలాంగులకు ప్రత్యేక హామీలు ఇచ్చారని చెప్పారు.పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ అధ్యక్షుడు కోట మల్లికార్జున్ రావ్ తో పాటు



వికలాంగులనాయకులు వడగం ఆంజనేయులు,సీటకోడూరు ఐలేష్,దామెర రమేష్,లకావత్ నరసింహ,స్వరూప,మట్టి కిషన్,పెండ్యాల ఆంజనేయులు,సత్యనారాయణ,రావుల సత్యనారాయణ,మంద ఎల్లయ్య,లకావత్ శ్రీనివాస్,వెంగలి నాగేష్,ఉల్లంగుల సర్వయ్య,వికలాంగులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ మే 5 ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామంలో ఆదివారం. మృతి చెందిన.ఈర్లపల్లి బొందయ్య మరియు దేశపాక సాయి కీర్తన కుటుంబ సభ్యులకు కీ శే%శ్రీశ్రీ% పైళ్ళ సత్యనారాయణ రెడ్డి-రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు శ్రీ పైళ్ళ వెంకట్ రెడ్డి-శాలిని దంపతులు చెరో 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి నాయకులు వరకాంతమ్ రాజేందర్ రెడ్డి, తుమ్మల





సత్యనారాయణ రెడ్డి, మారోజు పరిపూర్ణ చారి, పగిడిమర్రి దశరథ,బొక్క విఠల్ రెడ్డి, %వీణ% జహంగీర్, బొక్క భాస్కర్ రెడ్డి, ఇంజమూరి రమేష్, పోలేపల్లి బాల నర్సింహా,ఈతాప మల్లేశం, ఈర్ల పల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటరీ ఎన్నికల ప్రచారం



**గంగారం మండలంలో మంత్రి సీతక్క పర్యటన**

మహబూబాబాద్ పార్లమెంటరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మాజీ కేంద్ర మంత్రివర్యులు వారి గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రివర్యులు వారి ఆదేశాల మేరకు...

తేదీ 06, మే 2024 సోమవారం ఉదయం 9 గం లకు గంగారం మండలం తిరుమలగండి నుండి భారీ బైక్ ర్యాలీ తో సీతక్క గ్రామ గ్రామాన రథంపై ప్రసంగిస్తూ భారీ ర్యాలీగా గంగారం మండల కేంద్రం నుండి జంగాలపల్లి తిరిగి పెద్దఎల్లాపురం గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు భోజనాలు కలవు అనంతరం మర్రిగూడెం మీదగా అక్క ప్రచారం కొనసాగుతుంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులకు విన్నపం యొక్క బైక్ ర్యాలీ సభ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చాలా ముఖ్యమైన సభ కావున భారీ మొత్తంలో కార్యకర్తలు హాజరు కాగలరని పిలుపునిస్తూ...

నోటు:- పెద్దఎల్లాపురం గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు భోజన సౌకర్యం కలదు

- ధన్యవాదములు మిత్రులారా!!

గంగారం మండల కాంగ్రెస్ మండల కమిటీ

## మురళి కుటుంబానికి స్ట్రీట్ వెండర్ సంఘం ఆర్థిక సహాయం



**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

షాద్ నగర్ పట్టణంలో పండ్లు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతున్న మురళి కుటుంబానికి వీధి వ్యాపారుల సంఘం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఇటీవల మురళి కుమారుడు సందీప్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న తోటి వ్యాపారులు సంఘం తరఫున ఐదువేల రూపాయలను మురళి కుటుంబానికి అందజేశారు.చేతికి వచ్చిన కొడుకు అకాలంగా మృతి చెందడంతో అ కుటుంబానికి సంఘం అండగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.తోటి సభ్యుడు కష్టాల కడలిలో ఉంటే తాము తట్టుకోలేమని తోచిన సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని ఆ కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు .ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు వసీం,కోశాధికారి రహమత్ జాని ,ఉపాధ్యక్షులు, మతిన్ మీదిపేట రాజశేఖర్ ,హరీష్ తదితరులు పాల్గొన్నార

## ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మిక దాడి..



**భారీగా లభ్యమైన మద్యం..**

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మండలంలోని దుమ్ముగూడెం, ఆంధ్ర కేసరి గ్రామాల నడుమ గల ప్రధాన రహదారి పక్కన గల ఓ చిరు దుకాణంలో భారీగా మద్యం నిల్వలు పట్టుబడ్డాయి.పట్టుబడిన మద్యం నిల్వలను ఫ్లయింగ్ స్కాడ్ సిబ్బంది సీజ్ చేసి కేసు నమోదు చేశారు

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 5

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గడ్డం వంశీకృష్ణను గెలిపించుకొని కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మంథని మండలం భట్టుపల్లి, ఖాన్సాయిపేట గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ నర్సింగరావు, సీనియర్ నాయకులు పేరవేన లింగయ్య, నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, మహాదేవ్ బోగొండ రవి, కుడుదుల కోటయ్య, చంద్రు రాజమల్లు, సింగిల్విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, నాయకులు శ్రీనివాస్ సదువలి, కొండ మహేందర్, మధు, శంకర్, మంథని లక్ష్మణ్, గడ్డి కుమార్, పల్లా రాము,కనవేన మల్లేష్, రత్నాకర్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో జోరుగా ప్రచారం

**కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించిన ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు.**

**బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన**

**ఖచ్చితంగా కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్న ఓటర్లు**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**



ఎంపీ ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ జెట్ స్పీడ్ తో దూసుకెళ్తుంది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా, గ్రామాలు పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో ప్రజల నుంచి ఊహించని రీతిలో స్పందన రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ గెలుపు గెలుపు పై ధీమాతో ఉన్నారు. ఇందులో భాగంగానే ఆదివారం సాయంత్రం షాద్ నగర్ మున్సిపాలిటీ లోని గంజ్, మెయిన్ రోడ్, పరిగి రోడ్, పలు కాలనీలలో మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్నికల ఇంచార్జ్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెయిన్ రోడ్ లోని వ్యాపార సముదాయాలవద్ద, దుకాణాలలో ఓట్లను అభ్యర్థించడంతోపాటు వీధి వ్యాపారులతో ప్రత్యక్షంగా మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రచార సమయంలో ప్రజల నుంచి బిఆర్ఎస్ పార్టీకి మంచి స్పందన లభిస్తుందని, కెసిఆర్ పాలనలో అందిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తాయని చెప్పారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రజలే స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరును విమర్శిస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పాలమూరు జిల్లాకు ఏం చేసిందో చెప్పి ఓట్లు అడిగితే బాగుండేదని, కాంగ్రెస్ బిజెపిలకు తెలంగాణ ప్రజల ఓట్లను అడిగే కనీస అర్హత లేదని ఈ సందర్భంగా అన్నారు.

# ఈ.వి.ఎం. కమీషనింగ్ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /మంచిర్యాల్ నియోజకవర్గం /నస్పూర్**



లోక్‌సభ ఎన్నికలు-2024 నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల

అసెంబ్లీ సెగ్మెంట్‌లలో జరుగనున్న ఎన్నికల నిర్వహణలో ఈ.వి.ఎం. కమీషనింగ్ ప్రక్రియ పకద్బంధీగా చేపట్టాలని జిల్లా

ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు

చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి మంచిర్యాల రాజస్వ మండల

అధకారి వి.రాములుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం. కమీషనింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో

జరుగనున్న లోక్‌సభ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బంధీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో

పని చేయాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్ కొరకు అదనపు బ్యాలెట్ యూనిట్లను అసెంబ్లీ సెగ్మెంట్ల

వారిగా ర్యాండమైజేషన్ చేయడం జరిగిందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో 42 మంది అభ్యర్థులు పోటీలో

ఉండటంతో అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్నందున ఈ.సి.ఐ. ఎల్. కంపెనీ నుండి 1 వేయి 800 అదనపు

బ్యాలెట్ యూనిట్లు రాగా ప్రథమ స్థాయి పరిశీలన పూర్తి చేసి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని, 002-చెన్నూర్

(ఎస్.సి) శాసనసభ నియోజకవర్గానికి 575, 009-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజకవర్గానికి 575, 004-మంచిర్యాల

నియోజకవర్గానికి 726 కేటాయించడం జరిగిందని, ఆయా సెగ్మెంట్లకు కేటాయించిన ప్రకారంగా గట్టి బందోబస్తు ఏర్పాట్ల

మధ్య తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని, 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా

నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. అనంతరం రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఏర్పాటు శ్ఫ్ఫ్ప్ర

ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించి పోస్టల్ బ్యాలెట్ తీరును పరిశీలించారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు,

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫారం-12 ద్వారా

దరఖాస్తు చేసుకోగా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అవకాశం కల్పించడం జరిగిందని, అర్హులకు ఓటరు

ఫెసిలిటేషన్ కేంద్రం వివరాలు ఎస్.ఎం. ఎస్. ద్వారా అందుతాయని, ఈ నెల 8వ తేదీ వరకు ఉదయం 9 గం?ల నుండి

సాయంత్రం 5 గం?ల వరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహశిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు,

సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే గిరిజన, దళితులకు గౌరవం






**- కేంద్ర మంత్రి మురుగన్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి ప్రధానమంత్రిగా మోడీ బాధ్యతలు తీసుకున్న తర్వాతనే ఈ దేశంలోని గిరిజనులకు, దళితులకు సమాజంలో అన్ని రంగాల్లో ప్రాధాన్యతను ఇవ్వడమే కాక అత్యున్నతంగా గౌరవించి వారిని అన్ని రంగాలలో సత్కరించిందని కేంద్ర ప్రసార, పశుసంవర్ధక శాఖ మంత్రి మురుగన్ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని షమ్స్ ఫంక్షన్ హాల్ లో బీజేపీ పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మురుగన్ మాట్లాడుతూ%ౕ% కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ప్రధానమంత్రిగా మోడీ బాధ్యతలు తీసుకున్న అనంతరం దళిత, ఆదివాసి గిరిజన మహిళలకు ఈ దేశ ప్రథమ పౌరులైన రాష్ట్రపతి పదవినిచ్చి వారిని అత్యున్నతంగా గౌరవించిన ఘనత ప్రధానమంత్రి మోడీకే దక్కుతుందన్నారు. ప్రధానమంత్రి మోడీని మూడోసారి కూడా ప్రధానమంత్రిగా గెలిపించేందుకు నాగర్ కర్నూల్ బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.నా వారసుడిగా భరత్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి%ౕ% ఎంపీ పోతుగంటి రాములు

75 సంవత్సరాల స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా అభివృద్ధికి నోచుకోని ఎస్సీ ఎస్టీలకు బీజేపీతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు ఇదే సమావేశంలో అన్నారు. 30 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతికి పాల్పడకుండా నీతి నిజాయితీలే శ్వాసగా జీవించానని, నా వారసుడిగా విద్యావంతుడైన నా కొడుకు భరత్ ను మీ సేవకై తీసుకొస్తున్నానని, కమల పువ్వు గుర్తుపై ఓటు వేసి బ్రతుకు అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించి మోడీ మూడోసారిగా ప్రధానమంత్రి అయ్యేలా మీరంతా దీవించాలని గిరిజనులను ఉద్దేశించి ఆయన కోరారు.బిజెపి బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను మే 13 వ తారీఖున పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి, మరోసారి మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేలా మీరంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జాతీయ నాయకులు మంగ్య నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి గణేష్, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శ్రీను నాయక్,రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్తాల రేనయ్య, కౌన్సిలర్ సుగుణమ్మ రాథోడ్,నాగరాజు, చందూలాల్ చౌహాన్, మహిళా నాయకురాలు బలమూరు జానకి,తేజ, స్థానిక నాయకులు పత్య నాయక్, రవీందర్,శివాజీ నరేష్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కమలం పువ్వుకు ఓటు వేసి భరత్ ప్రసాద్ ను గెలిపించండి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా:

బిజెపి నాయకులు డి.నారాయణ, పురుషోత్తం రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కోసమై వనపర్తి మండలం ఎద్దుల గేరి,మెంటేపల్లి మరియు అంకూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రెండు లక్షల రుణమాఫీ ధాన్యానికి మద్దతు ధరపై 500/- బోనస్,పెట్టుబడి సాయం రైతు భరోసా పేరిట ఎకరాకు 15000, రైతు కూలీలకు 12,500 ఇస్తానని అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతాంగానికి ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని,

ఐదు నెలలైనా రైతు భరోసా దిక్కేలేదని ఇప్పుడు రైతులు ఓట్లు వేయరని గ్రహించి మే తొమ్మిదో తారీఖు లోపు రైతు భరోసా పూర్తి చేస్తానని అంటే పెట్టుబడి సాయం పంటలు వేసే ముందు ఇస్తే పెట్టుబడి సాయం అవుతుంది కానీ పంట కోతలు కోసిన తరువాత పెట్టుబడి సాయం ఎలా అవుతుందని విమర్శించారు సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత 60 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ అవినీతి పాలనలు, కుంభకోణాల పేరిట దోచుకోవడం విదేశాల్లో దాచుకోవడం దేశాన్ని అభివృద్ధిలో తిరోగమనం వైపు నడిపించి ఉగ్రవాదం, మావోయిజం లకు మద్దతు పలికి ప్రపంచంలో భారత దేశ కీర్తి ప్రతిష్టను అధమ స్థానానికి చేర్చిన కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా కేవలం 10 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ప్రపంచ ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని

మరొకమారు నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా అధికారంలోకి వస్తే ఆర్థిక వ్యవస్థలో మూడవ స్థానానికి నిలబెట్టే గ్యారెంటీ నాది అని మోడీ హామీ ఇచ్చారని మోడీ గ్యారెంటీ అంటే



పూర్తిగా పూర్తయ్యే గ్యారెంటీ అని రాబోయేకాలంలోభారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలవడానికి అహర్నిశలు శ్రమిస్తున్న నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడి పోతుగంటి భరత్ ప్రసాద్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ప్రచారంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వరరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేష్ మాజీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ ఎద్దుల రవి, మెంటే హనుమంతు, మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, శక్తి కేంద్ర ఇన్చార్జులు జిపి వెంకటేశ్ యాదవ్, రాజేందర్ ,మాజీ వార్డు మెంబర్లు సాయన్న, రాములు ఎద్దుల అశోక్ సీనియర్ నాయకులు మెంటేనాగేంద్రం ,మెంటే ఆంజనేయులు,తిరుమలయ్య , మంద శ్రీనివాసులు , రాములు సోమన్న తిరుమలేష్ అంజి రాము శీను బీసీ రెడ్డి నరేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని పులిగిల్లలో ఇంటింటి ప్రచారం

-నాయకులు నక్కల మాధవరెడ్డి ఆధ్వర్యంలో

వలిగొండ మే 5 ప్రజా గొంతుక ప్రతినిధి:

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు నక్కల మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో చెయ్యి గుర్తుపై ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపిని గద్దె దించి కాంగ్రెస్ జెండా పార్లమెంటులో ఎగురవేయాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, వాకిటి సంజీవరెడ్డి పల్సం భాస్కర్, దయ్యాల శ్రీశైలం, బుగ్గ మనోజ్, సంఘుపాక మధు, పైళ్ళ శేఖర్ రెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి, వేముల అశోక్, వేముల రామోజీ, పల్లెర్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

-బి ఆర్ ఎస్ హయాంలోనే అభివృద్ధి

-మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర మే 05(ప్రజా గొంతుక )

మండల పరిధిలో కోరిపల్లి గంట్లకుంట వడ్డే కొత్తపల్లి పోచారం పెద్ద వంగర చిట్యాల బొమ్మకలు ముత్య తండా ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు శాసన సభాపతి సిరికొండ మధుసూదనా చారి పాల్గొని అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పే మాటలేమో ఆకాశంలో చేతలేమొ పాతాళంలో కాంగ్రెస్ అహంకారాన్ని ఎంపీ ఎన్నికల ద్వారా దెబ్బ కొట్టాలి అందరం సమిష్టంగా కృషి చేస్తే పార్లమెంట్ మనదే ఉద్యమకారుడు మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజార్టీతో వరంగల్ ఎంపీగా గెలిపించుకునే బాధ్యత మన అందరికీ ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం జనంలో నమ్మక పోయింది ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ బిజెపిలు చేసిన మోసాల పైన చర్చించండి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బూతు ఇన్చార్జిలను మాజీ సర్పంచులను బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కలుపుకొని కాంగ్రెస్ బిజెపి మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలతో మారేపల్లి సుధీర్ కుమార్ కి ఓటు వేసుకొని ఎంపీగా గెలిపించుకోవాలి అని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్టు లాంటి అన్ని పథకాలు ఆగిపోయాయి కరెంటు కోతలను మరియు అనేకమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు



ఐలయ్య,సీనియర్ నాయకులు వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,శ్రీరామ్ సుధీర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి,రైతు కోఆర్డినేటర్ బొమ్మిడి కృష్ణారెడ్డి,మండల్ సోషల్ మీడియా మల్లేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర వెంకన్న,ఎం నవీన్,మహంకాళి యాకన్న, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్ట రమేష్,ముఖ్య నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎలిగేడు మండలంలో ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దాసరి.

ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎలిగేడు మండలం లోకపేట, ముప్పిరితోట, రాములపల్లి,ర్యాకల్ దేవ్ పల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీ సోదరులతో, మహిళ లతో ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నుభభారీ మెజార్టీ తో గెలిపిచాలని కోరిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలు ఇప్పటి వరకు ఏది కూడా నెరవేర్చలేదని అలాగే రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ కు ఓటు వెయ్యొద్దని గ్రామాలలో ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ప్రసాద్ రావు,అనుబంధ సంఘాల అధ్యక్షులు పెద్ది సమ్మయ్య,కప్పల ప్రవీణ్ ,తిరుపతి,బాపయ్య, తిరుపతి రెడ్డి,రాజేశం ,ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు వేణు మాధవరావు, పెద్దల్ల ఐలయ్య ,ఎంపీటీసీ లు నారాగోని ఎల్లమ్మ (విజయ్),ప్రేమలత - కమలాకర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు తిరుమలేష్,లక్ష్మణ్,కనకయ్య, నరేష్,నాయకులు రాజ కొంరయ్య,పాల రవీందర్ రావు,తిరుపతి, మల్లేష్, నారగోని రాములు,నర్సింగం, మాజీ ఉప సర్పంచ్ లు మల్లేశం, సంతోష్,ముత్యం లచ్చయ్య, సదయ్య, శ్రీనివాస్, వెంకటేష్, సంపత్, రాజేశం,పొన్నం రాంచంద్రం, తీట్ల పున్నం, కోమాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింగం, గోపు శ్రీనివాస్ రెడ్డి,మధు, గోళ్ళే సంపత్,భూమయ్య, సాయి నాథ్,





కుమార్ ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# గడ్డం వంశీ గెలవాలని మల్లన్న ఆలయంలో పూజలు...

- మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల :

పెద్దపెల్లి జిల్లాలోని అతి పెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గారు గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓదెల మల్లన్న దివ్య ఆశీస్సులతో గడ్డ వంశీ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆశ భావ వ్యక్తం చేశారు

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్న గడ్డం వంశీ కృష్ణ ని ప్రజలందరూ ఆదరించి , ఆశీర్వదించి ఓటేసి పార్లమెంటుకు పంపాలని కోరారు యువకుడు ఉత్సాహవంతుడు పార్లమెంట్లో మన గలాన్ని , బలాన్ని వినిపించే నాయకుడు వంశి మాత్రమేనని వారిని గెలిపించడం ద్వారా మన ప్రాంతనికి అభివృద్ధి మరియు యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది కనుక మే 13న జరిగే ఎన్నికల్లో మూడో నెంబర్లుపై గడ్డం వంశీ కృష్ణ చేతి గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు మరియు మన



పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు నాయకత్వంలో అత్యధిక మెజార్టీతో గడ్డం వంశీ కృష్ణ గెలవబోతున్నారని , దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నాడు అని దీమా వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి , ముదామల్ల రమేష్ , నెదురు మల్లేష్ , కందుల అశోక్ , జంగం కొమరయ్య , చంచల సంపత్ , పెడిరెడ్డి రాజిరెడ్డి , తిరుపతి , ఐలయ్య , శ్రీనివాస్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ప్రగతి అరుణమ్మతోనే సాధ్యం



బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు భూపాల చారి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

పాలమూరులో అభివృద్ధి జరగాలంటే అది అరుణమ్మతోనే సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి, మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అన్నారు. చౌదరి గూడెం మండలంలోని వీరన్నపేట, చేగిరెడ్డి ఘనాపూర్, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు,కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి రాకుండా ఆపే శక్తి ఎవ్వరికీ లేదనీ

ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు.

ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు నరేంద్రమోదీ కే మా ఓటు అని బహిరంగంగా చెప్పడం శుభ పరిణామం అని చెప్పుకొచ్చారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేష్,అంజి,శక్తి కేంద్ర ఇంచార్జ్ చంద్రశేఖర్, మల్లేష్,సాయి,నర్సింహులు గ్రామ భూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పర్ణశాల రామయ్యను దర్శించుకున్న జడ్జి సాయి శ్రీ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండో అదనపు జ్యుడీషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సాయి శ్రీ కుటుంబ సమేతంగా పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వారికి ఆలయ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు. పర్ణశాల ఆలయంలో గల సీతారామచంద్ర స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు పంచవటి కుటీరం,పురాతన శివాలయం,సీతమ్మ వారి నారా చీరల ప్రదేశం,పవిత్ర గోదావరి నది తీరం ప్రాంతాలను దర్శించారు.ఈ సందర్భంగా వారు క్షేత్ర విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట హైకోర్టు సిబ్బంది రమేష్ ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు కంటెం రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్

ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి

డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కరపత్రాలతో ముమ్మరంగా కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలో నిర్వహించాలి అంటే ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుమ్మరి స్వామి,

మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,స్థానిక ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం,కడుమూరి రాంరెడ్డి, తమ్మలి రామచంద్రయ్య,నాగని ఎల్లయ్య,మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్,బిసి టౌన్ అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,ఏపూరి నర్సిములు,రాములు,జాఫర్ రామయ్య,బాలకృష్ణ,వెంకటయ్య,కుల్కచర్ల మండలం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కొమ్ము శ్రీనివాస్,కొడుదుటి భాను,యువ నాయకులు కృష్ణా,దొమ్మ వెంకటేష్,నరహరి, కేశవులు,మురళి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చామలకిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం మసిద్ గూడెం గ్రామములో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మర్రిమల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్జి చామలకిరణ్ కుమార్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తు మసిద్ గూడెంలో ప్రచారాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీని ఆదరించి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని గ్రామప్రజల ముందుకు రావాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అని హామీలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావలసిన అవసరం ఉన్నదని అన్నారు.మే 13న జరిగె ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమములో మండల కమిటి నాయకులు ఉబ్బువెంకటయ్య,ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాసర్లశ్రీనివాస్ రెడ్డి,గ్రామశాఖ ఆద్యక్షులు సూరిభూపాల్ రెడ్డి,తోటలింగ స్వామి,జిలాల ప్రశాంత్ రెడ్డి, షూరివెంకట్రెడ్డి,దొంతరబోయినవెంకటేశ్,వెంకటేశ్వరరావు,పల్చంవెంకటేశ్,చెక్కలింగస్వామి, మారయ్య,రాంరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి నీ చేద్దాం, భారత రాజ్యాంగాన్ని కాపాడు కుందాం:: రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.



ములుగు మే 5 : ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధి లోని నిర్మల్ జిల్లా కేంద్రంగా జరిగిన తెలంగాణ జన జాతర సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారికి స్వాగతం పలికిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ

భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాలి అంటే, ప్రజల కోసం ప్రజల మధ్యలో వుండే మన రాహుల్ గాంధీ నీ ప్రధాన మంత్రి నీ చేయాలనీ, ప్రధాన మంత్రి చేయాలంటే ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన ఆడబిడ్డ ఆత్రం సుగుణక్క కు ఓటు వేస్తే రాహుల్ గాంధీ కి వేసినట్టే,అదేవిధంగా బీజేపీ హయాంలో ఉద్యోగము ఉడిపోయింది,ఉద్యోగ కల్పన మూలన పడ్డది. పాఠాలు చెప్పవలసిన చేతులు బజ్జిలు వేస్తున్నాయి. చవువుకున్న డిగ్రీలు హెూటల్ పేరుల య్యాయి.

ఏడాదికి కోట్ల ఉద్యోగాలు అన్నారు వున్న ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మి కొలువులు కోనెట్ల కలిపాడు.అందుకే మెమోస్తున్నాం. మేము మీకు ఉద్యోగలిస్తున్నాం, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే అమలు చేసే ఐదు గ్యారంటీ హామీలు.

యువ న్యాయం మా భరోసా:

? నియామక భర్తీ భరోసాలి 30 లక్షల కొత్త కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి హామీ.

ఖచ్చితమైన మొదటి ఉద్యోగం. చదువుకున్న యువతకి సంవత్సరానికి రూ.లక్ష రూపాయల శిక్షణ భృతి

?? పేపర్ లీకుల నుండి విముక్తి. పేపర్ లీక్లను నిరోధించడానికి కఠినమైన చట్టాల రూపకల్పన చేస్తాం.

గిగ్ ఆర్థిక వ్యవస్థలో సామాజిక భద్రత గిగ్ వర్కర్లకు ఖచ్చితమైన పెన్షన్, బీమా మరియు ఉద్యోగ భద్రత. యువ కాంతి:. ప్రతి జిల్లాల్లో పంపిణీ చేసే విధంగా యువతకు రూ.5,000 కోట్లతో స్టార్టప్ ఫండ్.

కాంగ్రెస్ న్యాయ పత్రంబిబిచేయి మారుస్తుంది చేతి గీతనిబికులం, మతం, యుద్ధాలు మనకు కూడు పెట్టవు. పట్టెడన్నం.. చేతి నిండా పని, ఉద్యోగం కావాలంటే, చేతి గుర్తుకే ఓటెయ్యండని కోరారు.

## గుగ్గిళ్ళ దివ్యమూర్తికి జాతీయస్థాయి స్ఫూర్తిరత్న అవార్డు



ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ దివ్యమూర్తికి పెద్దపల్లి జిల్లా మంథనిలో జాతీయస్థాయి స్ఫూర్తిరత్న అవార్డు వరించింది. విభిన్న ప్రతిభారత్న బిరుదుతో శ్రీ గౌతమేశ్వర సాహితీ కళాసేవా సంస్థ గుగ్గిళ్ల శాలువాతో దివ్యమూర్తిని సత్కరించింది. విభిన్న రంగాలలో దివ్యమూర్తి చేస్తున్న కృషికి గాను ఈ అవార్డు వరించింది. ఈ అవార్డు ప్రముఖ పర్యావరణవేత్త పిట్టల రవిబాబు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ జాతీయస్థాయి అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందన్నాడు. ఇప్పటివరకు తనకు 32 అవార్డులు వచ్చాయని దివ్యమూర్తి తెలియజేశారు. ఈ అవార్డుల కార్యక్రమంలో దూడపాక శ్రీధర్, మ్యాజిక్ రాజా కొత్త శ్రీనివాస్ గుప్తా సత్యనారాయణ, గుండేటి కృష్ణ, రామన్న, కొత్తా శ్రీనివాస్ గుప్తా, కృష్ణమూర్తి శర్మ, వైరాగ్యం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడి రాజీనామా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మండల అధ్యక్షుడు కూరేళ్ళ రామాచారి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.



ములుగు మే 5 : భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కూరేళ్ళ రామాచారి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు,

వెంకటాపూర్ మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, పార్టీ మండల అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు చేసి, జిల్లా రైతు బంధు సమన్వయ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ, పార్టీకి చేదోడు వాదోడుగా ఉంటూ, పార్టీలో క్రియాశీలకంగా పని చేశానని, ఆదివారం భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు,

నియోజకవర్గంలో ఇంచార్జిలా పని తీరు, పార్టీలో గ్రూపు తగాదాలు నచ్చకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు,

త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణతో పాటు, ఏ పార్టీలో చెరబోయేది త్వరలోనే తెలియజేస్తానని, పార్టీలో తనకు సహకరించిన నాయ కులకు, యువతకు, కార్యకర్తలకు రామాచారి ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమన్వయ సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిదిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం గురించి ముఖ్య కార్యకర్తల సమన్వయ సదస్సు బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశము ముఖ్య అతిధిగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మునుగోడు ఇంచార్జి వెంకటనారాయణగౌడ్,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లప్రభాకర్ రెడ్డి ఈ సమావేశానికి హాజరైనారు.వారు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామమల్లెష్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అలాగే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రములో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ చింతలదామోదర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటినిరంజన్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డుశ్రీనివాస్ రెడ్డి,నాయకులు డిల్లిమాధవ రెడ్డి,కౌన్సిలర్లు,ఆలేనాగరాజు, తాడూరిశిరీషపరమేశ్,దుబ్బాక శశిధర్ రెడ్డి,పాషా,బొమ్మిరెడ్డి వెంకట్రెడ్డి,నరసింహా,కృష్ణయ్య

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజా గొంతుక మర్రిగూడ /ప్రతినిధి నక్క సిరియాల

మర్రిగూడ మండలం దామెర బీమణపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2006 - 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయుల హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా పై స్థాయి కి ఎదగాలని ఆశీర్వదించారు స్నేహితులు అందరు కలిసిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు ‘ ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు

## భువనగిరి పార్లమెంట్ ఎన్నికల బరిలో మేగవత్ చందు నాయక్

### కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి స్వతంత్ర అభ్యర్థి మేగవత్ చందు నాయక్

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల బరిలో మర్రిగూడ మండలం అజ్జలాపురం గ్రామవాసి స్వతంత్ర అభ్యర్థి చందు నాయక్ మేగవత్ బరిలో ఉన్నారు. పేద ప్రజాల అట్టడుగు వారికీ సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు నడుస్తున్నారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన చందు నాయక్ తనను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు రేపు జరగబోయే ఎన్నికల్లో ఆశీర్వదించినట్లయితే పార్లమెంటుకు పూర్తిస్థాయిలో అభివృద్ధికి పాటుపడి ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రతిక్షణం అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి ఎన్నికలలో తనకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని అయన కోరారు.

## చామల కిరణ్ కుమార్ గెలుపుకు గడపగడప ప్రచారం



ప్రజా గొంతుక / చండూర్ ప్రతినిధి నక్క సిరియాళ

చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గుండ్రపల్లి మాజీ సర్పంచ్ తీగల సుభాష్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేయాలని గడపగడప ప్రచారం చేశారు.ఈ సందర్భంగా తీగల సుభాష్ మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం జోరుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్, కట్కూరి వెంకటరెడ్డి, తర్రీ లింగస్వామి, కారింగు రాజు, కలగోని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వారిని పరామర్శించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు





ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

ఆదివారం రోజున సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామంలో ఓ రైతు మొక్కజొన్న చేనులో పనులు ముగించుకొని ట్రాక్టర్ పై చిన్న బొంకూర్ వెతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ట్రాక్టర్ పైనున్న ఏడుగురు మహిళల్లో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకొని హుటా హుటిగా ఎమ్మెల్యే విజయరమణ రావు సుల్తానాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన బేతి లక్ష్మి, మల్యాల వైష్ణవి, పోచంపల్లి రాజమ్మ మరణించడంతో వారి కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

## జీడిమెట్ల డివిజన్ లో బీజేపీ తరపున భరత్ సింహా రెడ్డి ప్రచారం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

మల్కాజ్గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్ రెడ్డి నగర్ ఫేస్-1/ ఫేస్-2, ఎం.ఎన్ రెడ్డి నగర్ ఈస్ట్/వెస్ట్, వెంకన్న హిల్స్ ఫేస్ -1 ఫేస్ -2 లలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కాలనీ సభ్యులని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

## చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో హెూం ఓటింగ్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో హెూం ఓటింగ్ కార్యక్రమంలో భాగంగా 85 సంవత్సరాల వయసు దాటిన వృద్దులు మరియు దివ్యాంగుల ఇంటింటికీ తిరిగి ఓటు వేయించడం జరిగింది చౌటుప్పల్ మండలంలో నాగవరం,మల్కాపురం,తూప్రాన్ పేట,తంగడుపల్లి,తదితర గ్రామాలకు చెందిన వారిని హెూం ఓటింగ్ లో 20మంది ఓటువేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్ మరియు ఆర్ఐసుధాకర్ రావు,మరియు మైక్రో అబ్జర్వర్ నవీన్,పోలీస్ కానిస్టేబుల్ సందీప్,మరియు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది ఆజాం,మరియు బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వంశీ ని భారీ మెజార్టీతో గెలిపించాలని... బైకు ర్యాలీ



ప్రజా గొంతుక ఓదెల :

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓదెల మల్లికార్జున స్వామి టెంపుల్లో ప్రత్యేక పూజలు చేసి ఓదెల నుండి మంచిర్యాల వరకు 5 నియోజక వర్గాలను కలుపుతూ బైక్ ర్యాలి నిర్వహించారు ఈ కార్యక్రమంలో.సామ రాజేందర్,పల్కల సాగర్ రెడ్డి.తుంగని అశోక్,కొత్తిరెడ్డి రంజిత్ రెడ్డి , అలుగువెల్లి తిరుపతి రెడ్డి,మిట్టపల్లి సారయ్య ,శ్రీమంతుల చంద్రమొగిలి జక్కుల మహేందర్ తధితులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడిద్దాం... మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్
మేడ్చల్ మల్కాజ్గిరి అభ్యర్థి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని షాపూర్ నగర్ రైతు బజారు నుండి షాపూర్ నగర్, చింతల్, గాంధీనగర్, గాజులరామారం, కైసర్ నగర్, సంజయ్ గాంధీ నగర్ లలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బాధ్యులు కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షత వహించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి సత్యం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 ముందు ఇచ్చినటువంటి ఎన్నికల వాగ్దానాలను ఏమీ నెరవేర్చకుండా పది సంవత్సరాల తర్వాత ఏ ముఖం పెట్టుకొని ఓట్ల అడగడానికి వస్తున్నారో ప్రశ్నించుకోవాలని అన్నారు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానం విదేశాల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని తీసుకువచ్చి దేశంలో ఉన్న పేదల బ్యాంకు ఖాతాల్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామన్న మోడీ బిజెపి వాగ్దానాలు ఏమైనాయో తెలపాలని నల్లధనాన్ని తీసుకురాకపోగా దేశంలో ఉన్నటువంటి సంపదను పెద్దపెద్ద కార్పోరేట్లు ఆదాని అంబానీ కంపెనీలకు దేశ సంపదను దోచిపెడుతూ దేశంలో ఉన్న లౌకిక ప్రజాస్వామ్యాన్ని అపాస్యం చేస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ రాముడు కృష్ణుడు హిందూమతం పేరుతోటి అధికారంలోకి రావాలని దేశంలో స్వతంత్రానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ యజమానులకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా ఎనిమిది గంటల పని దినాన్ని కాస్త 14 గంటలు పని దినంగా మార్చే కుట్ర చేస్తున్నారని ఇంకోపక్క దేశంలో ఉన్నటువంటి రైతాంగం నూతన రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా 16 నెలలపాటు ఢిల్లీ చుట్టూ రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి లాఠీలు తూటాలకు బెదరకుండా పోరాటం చేశారని ఆ పోరాటానికి తలవంచి నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందని ఆయన అన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే పని చేస్తున్నదని ఆయన అన్నారు అందుకే బీజేపీని తెలంగాణ లో ఎక్కడ గెలవనీయకూడదని ఈ దేశాన్ని బిజెపి నుంచి విముక్తి చేయాలని ఆయన కోరారు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తు పైన ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నియోజకవర్గ నాయకులు వెంకట్రామయ్య బి, సత్యం పి, శంకర్
ఈ, దేవదానం కే, శీను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర, అశోక్ జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ శంకర్ పార్టీ నాయకులు కృష్ణనాయక్ చంద్రశేఖర్ వెంకట్ నర్సయ్య, జి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే ఎస్సీల అభివృద్ధి.



**- ఎమ్మెల్యేలు విజయ రమణారావు, వివేక్.**

**- కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మార్పీఎస్ మద్దతు.**

ప్రజా గొంతుక పెద్దపల్లి :
ఎస్సీల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యని పెద్దపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు విజయ రమణారావు, వివేక్ వెంకట స్వామి అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించి పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశికృష్ణకు మద్దతు ప్రకటించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. ఎస్సీల సంక్షేమం కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ గెలుపుకు ఎమ్మార్పీఎస్ చేస్తున్న కృషికి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి పాపయ్య మాదిగ, కొండ్ర శంకర్ మాదిగ, పెర్క నవీన్ మాదిగ, ఈర్ల స్వరూప, బొంకూరి నర్సయ్య, పెద్దసంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరిన బారాస గ్రామశాఖ మాజీ అధ్యక్షులు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:
మండలంలోని ఓబుల్ కేశవపూర్ గ్రామంలో బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో బారాస గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మిట్ట రాములు,బుర్ర జనార్ధన్,దూసరి సాగర్ గౌడ్ తదితరులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్ హాజరయ్యారు. జొన్న పెల్లి జనార్ధన్ రెడ్డి,మాచర్ల సిద్దులు,కళ్లెపు సిద్దులు,ముక్క నరసింగ రావు,కొప్పుల మహేష్,మొక్క చందు,మిట్ట శ్రీనివాసు,బడికే మహేష్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరడం జరిగింది.